

విద్యార్థి వెలుగు
Volume II-Issue VI
June 2019
HOLY BIBLE
1 JOHN
ఈ తరానికి యుఇయస్ఐ పరిచర్య యొక్క ఔచిత్యం
Saisir et servir les desseins de Dieu
dans un continent en mouvement
Relevance of UESI
in this age



Prof. & Mrs. H Enoch



Dr. & Mrs. T N Sterrett



Mr. & Mrs. David CC Watson



Mr. & Mrs. D Jeyapaul



H S Ponnuraj



# జ్ఞాపకాలు

– యం. విజయ్ ప్రసాద్

ప్రపంచ క్రికెట్ కప్ పోరాటం ప్రారంభమయింది. 1975లో మొట్టమొదటి సారిగా భారతజట్టు ఈ పోటీలో పాల్గొనడానికి అర్హత సంపాదించింది. 1983లో బలిష్టమైన జట్టుగా పేరొందిన వెస్టిండీస్‌పై ఫైనల్‌లో విజయం సాధించి ప్రపంచకప్ క్రికెట్ విజేతలుగా ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. క్రికెట్ మేధావులు, క్రీడా సంపాదకులు ఈ చిరస్మరణీయ విజయాన్ని పదే పదే జ్ఞాపకం చేసుకుంటూ క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహిస్తుంటారు. 1983 ప్రపంచ క్రికెట్ పోటీలో భారతజట్టు జింబాబ్వేతో ఆడిన లీగ్ మ్యాచ్‌లో 17 పరుగులకు 5 వికెట్లు కోల్పోయి, ఓటమికి చేరువయింది. కానీ కపిల్‌దేవ్ అద్భుతమైన ఆట తీరు కనపరిచి 138 బంతులలో 175 పరుగులు చేసి భారతజుట్టుకు అనూహ్యమైన విజయాన్ని అందించాడు. రోజర్‌బిన్నీ అత్యుత్తమ బౌలర్‌గా రాణించి ఆ పోటీలలో 18 వికెట్లను కైవసం చేసుకున్నాడు. అమర్‌నాథ్, క్రిష్ణమాచారి శ్రీకాంత్, కిర్మాణి వంటి క్రీడాకారులు అత్యుత్తమ క్రికెట్ ఆటను ప్రదర్శించి క్రికెట్ అభిమానుల జ్ఞాపకాలలో చిరస్థాయిగా నిలిచిపోయారు. 1987లో చేతన్‌శర్మ, 1992లో మనోజ్‌ప్రభాకర్, 1996లో టెండుల్కర్, 1999లో ద్రావిడ్, 2003లో జహీర్‌ఖాన్, 2007లో సెహ్వాగ్, 2011లో ప్రపంచకప్ మరొకసారి గెలిచిన ధోని వంటి క్రికెట్ క్రీడాకారుల ఆవిర్భావానికి ఆ జ్ఞాపకాలు కారణమయ్యాయి.

అది 1949... ప్రస్తుత చెన్నైలోని 190, పూనమల్లెహైరోడ్‌లోని ఓ ప్రొఫెసర్ లివింగ్‌రూమ్‌లో ముగ్గురు విద్యార్థులు కూర్చుని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. ప్రొఫెసర్ గారు రానే వచ్చారు. వారితో కలసి దేవుని వాక్యాన్ని ధ్యానించారు. ఆ ప్రొఫెసర్ హన్నింగ్‌టన్ ఈనాక్, ఆ విద్యార్థులు టామ్‌త్రిల్లే, గోకనేయ, సైమన్ ఆ చిన్న బైబిల్ స్టడీ సెల్ భారతదేశంలోని ఎంతోమంది విద్యార్థులకు ఆశాకిరణం అయింది. 1954 సెప్టెంబర్ 18వ తేదీన కాట్‌పాడిలో ఈ విద్యార్థి ఉద్యమానికి యుఇయస్ఐ గా నామకరణం చేయడం జరిగింది. ప్రెసిడెన్సీ కళాశాలలో అధ్యాపకునిగా పని చేస్తున్న ఈనాక్, ఝాన్సీలోని బైబిల్ కళాశాలలో ఉపాధ్యాయులుగా ఉన్న స్టెర్రెట్ దంపతులు, క్రిస్టియన్ మెడికల్ కళాశాల, వేలూరు నందు వైద్యులుగా పనిచేయుచున్న డా. మూడీ, యుఇయస్ఐ మ్యాగజైన్ 'ఇవాంజిలికల్ స్టూడెంట్'కు మొట్టమొదటి ఎడిటర్ డేవిడ్ సి.సి. వాట్సన్ ప్రారంభంలో ఉద్యమానికి క్రీస్తు అనే మూలరాయిని ఆధారంగా చేసుకొని నిర్మాణంలో పాల్గొన్న సజీవమైన రాళ్ళు.

వీరి జీవితాల జ్ఞాపకాలు ఎంతోమంది సేవానాయకులను చిత్రికపట్టి గొప్ప సాక్షి సమూహాన్ని లేవనెత్తాయి. ప్రొఫెసర్ ఈనాక్ దేవుని మీద ఆధారపడిన వ్యక్తి. తాను నమ్మిన దేవుని, నమ్మకస్తునిగా అనుభవించిన వ్యక్తి. ఓసారి 'ఎరేజర్' కనిపించకపోవడంతో ప్రార్థన చేసి తిరిగి సంపాదించుకున్నాడు. విషయం చిన్నదైనా, పెద్దదైనా ప్రభువు పాదాలదగ్గరకు వచ్చే అలవాటు కలిగిన ప్రార్థనాపరుడు ఈనాక్. కోటగిరిలో ఓ క్యాంపు సమయంలో సెప్టిక్ ట్యాంకు నిండి పరిష్కారం కోసం ఆలోచించే తరుణంలో స్వయంగా శుభ్రపరచిన సేవానాయకుడు స్టెర్రట్, మనుషులను ప్రేమించి వస్తువులను వాడుకోవాలనేది వారి నినాదం. వందల కిలోమీటర్లు ప్రయాణించి 'ఎవల్యూషన్ ఆర్ క్రియేషన్' ఫిల్మ్‌ను కళాశాల ప్రాంగణాలలో విద్యార్థులకు చూపి సువార్త చాటిన అలుపెరుగని సువార్తికుడు డా. మూడీ. దేవుడు మన ఉద్యమ ప్రారంభంలో తరాల జ్ఞాపకాలలో మిగిలిపోయే వ్యక్తులను, వ్యక్తిత్వాలను మనకు ఇచ్చాడు. వారి జీవితాలలోని సజీవమైన వారి జ్ఞాపకాలు ఎంతోమందిని ఆత్మీయంగా బలపరిచాయి.

ఈ పరిచర్యలో సజీవ సాక్ష్యాలుగా ఉంచాయి. చాందుపిళ్ళ, హెచ్.ఎస్. పొన్నురాజ్, జయపాల్, సత్మూర్తి, పి.సి.వర్గీస్, పి. అగస్టీన్, జోసెఫ్ అభిషేకరావు, డా. దేవపాల్ వంటి సేవా నాయకులు ఆ జ్ఞాపకాల వారసత్వానికి చెందినవారే. తమకు ముందున్న వారి ఆత్మీయ జీవితాలలో ప్రభువు ఉంచిన జ్ఞాపకాలను మాదిరిగా చేసుకుని జీవించిన ఈ జీవితాలు విద్యార్థి పరిచర్యకు పునాదిరాళ్ళు. త్యాగపూరితమైన ప్రేమ, క్రీస్తు కేంద్రితమైన జీవనం, వాక్యమే అనుదిన ఆహారంగా కలిగిన జీవనవిధానం, మాదిరి సేవానాయకత్వం, పూర్తిగా కనుమరుగైన 'నేను', 'నా' అనే పదజాలం, ప్రార్థన ఊపిరిగా కలిగిన ఆత్మీయ జీవితం వెరసి మన పితరుల జీవితాలు, ఆ జీవితాలలోని జ్ఞాపకాలు తరాలను ప్రోత్సహిస్తూ పురికొల్పుతున్నాయి. ఈ జీవితాలలోని జ్ఞాపకాలను ఈ తరం మాదిరిగా సొంతం చేసుకోవాలి. అప్పుడే మన పితరుల వారసత్వానికి మనం వారసులమౌతాము.

"....తాను వారి దేవుడనని అనిపించుకొనుటకు దేవుడు వారిని గూర్చి సిగ్గుపడడు, ....." హెబ్రీ 11 : 16

"వీరందరు తమ విశ్వాసము ద్వారా సాక్ష్యము పొందిన వారైనను, మనము లేకుండా సంపూర్ణులు కాకుండు నిమిత్తము, దేవుడు మన కొరకు మరి శ్రేష్ఠమైన దానిని ముందుగా సిద్ధపరచెను...." హెబ్రీ 11 : 39,40

**ఈ మాటలతో బలపడదాం. మరో తరం జ్ఞాపకాలలో మిగిలిపోయే జీవితాన్ని జీవిద్దాం!... విద్యార్థుల కోసం .....**

**June 2019**
**VIDYARTHI VELUGU**
A publication of the UESI-TS Publication Trust

# contents

1. Relevance of UESI Ministry 5
2. నేను నా తరానికి, రాబోయే తరాలకు ఆశీర్వాదకరంగా! 8
3. భార్య భర్త – బాధ్యతలు -Wife and Husband - Responsibilities 11
4. మన వారసత్వం 20
5. జెఫన్యా – చీకటిలో వెలుగు 22
7. వ్యక్తిగత బైబిల్ పఠనము అన్వయింపు (Application) 24
8. LEGACY OF OUR FORE FATHERS 26
9. ప్రేమ... విశ్వాసము... నిరీక్షణ.... మన పితరులు 27

**EDITORIAL BOARD**
Editor and Publisher:
Mr. Sudhir Kumar Gaddam, Hyderabad.
Managing Editor: Mr. Vijay Prasad, Hyderabad.
Litt. Dept. Secretary:
**Members:**
Dr. Mercy Sujatha, Hyderabad.
Mrs. Ruth Vinay, Rangareddy.
Mr. Michael Fernandez, Hyderabad.
Mr. Simon, Hyderabad.
Mr. Enoch.Y., Khammam.
Mr. David Bollampalli, Hyderabad.

## UESI-TS Account Details

Account Name: UESI-TS
Bank: State Bank of India
Branch: Barkatpura A/c. No.:35233350086
IFSC code: SBIN0007641
Kindly inform office or SMS after deposit to
Ph. 7386598974/ 8074042465

**July: Prayer, August: Church**
Note: Please send your write-ups on or before 15th of every month to: editorvv2018@gmail.com

## విద్యార్థి వెలుగు మాకు అందడంలేదు... అందాలంటే!

- మీ సబ్‌స్క్రిప్షన్‌ను రెన్యూవల్ చేసుకోవాలేమో త్వరపడండి.
- మీ సబ్‌స్క్రిప్షన్ ఇంకా చెల్లించలేదేమో గమనించండి.
- మీ చిరునామా సరిగా ఉందో లేదో చూడండి.
- మీ చిరునామా మారితే వెంటనే ఎడిటర్‌కు తెలుపండి.
- మీ ఏరియా పోస్ట్‌మాన్‌ను కలిసి మీ చిరునామా వివరాలు తెలుపండి.
- మీరు గృహంలో లేనపుడు ఉత్తరాలు పదిలంగా మీకు చేరడానికి మీ గేటుకు సొంత పోస్ట్ బాక్స్ అమర్చుకోండి.
- విద్యార్థి వెలుగు అందనప్పుడు వెంటనే ఎడిటర్‌కు తెలుపండి.

ఇట్లు,
**మీ ఎడిటర్.**






క్రీస్తు నందు నా ప్రియులైన జతపనివారలకు,

మన ప్రభువైన క్రీస్తు యేసు వారి ప్రశస్తమైన నామములో శుభములు. మీలో ఒకనిగా ఈ లేఖ ద్వారా మీ అందరినీ కలవడానికి దేవుడు నాకు దయచేసిన ఈ గొప్ప ఆధిక్యతను బట్టి ప్రభువును నేనెంతగానో స్తుతిస్తున్నాను. తెలంగాణ రాష్ట్రంలోని కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులను క్రీస్తు కొరకు సంపాదించి వారిని సంపూర్ణ శిష్యత్వం లోనికి నడిపేలా, క్రైస్తవ నాయకులుగా నిలబెట్టాలనే గొప్ప దర్శనంతో మనలను అందర్ని యు.ఇ.యస్.ఐ.కుటుంబంలో చేర్చి, సహవాసాన్నిచ్చిన ఆ దేవదేవునికే మహిమ కలుగును గాక.

మనము చూస్తూ వుండగానే అనేక సవాళ్ళతో కూడిన మరియొక విద్యా సంవత్సరం మన ముందుకు వచ్చేసింది. ప్రారంభ కూడికలు, బైబిల్ స్టడీస్, యితర సహవాస సమయాలు మరియు క్రొత్త విద్యార్థుల పరిచయాలతో మొదలై, విద్యార్థుల పరిచర్యలో నిమగ్నమైపోతాం. ప్రస్తుత సమాజంలో విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను అర్థం చేసుకుంటూ, వారు ఎదుర్కొనే ప్రతి సమస్యకూ మన ప్రభువైన క్రీస్తు యేసే జవాబు అని చెప్పగలిగే సామర్థ్యం మనమందరము కలిగి వుండాలన్నదే మన అందరి పట్ల దేవునికున్న ఉన్నతమైన ప్రణాళిక. ఈ మధ్య కాలంలో విద్యార్థి లోకంలోని క్రొత్త పోకడల దృష్ట్యా, మనమెంతైన ప్రార్థనా పూర్వకమైన వ్యూహాలను అనుసరిస్తూ ప్రణాళిక బద్ధంగా మన వ్యక్తిగత జీవితాలను కాపాడుకొనుచూ విద్యార్థులైతే చదువులను, పరిచర్యను, గ్రాడ్యుయేట్లయితే కుటుంబాలను, ఉద్యోగాలను మరియు పరిచర్యను సమతుల్యం చేసుకుంటూ అందరం కలిసి పనిచేయాల్సిన బాధ్యత ఎంతైన మన మీద కలదు. చరిత్రలో భక్తుడైన దావీదు దేవుని సంకల్పము చొప్పున పిలువబడి తన తరము వారికి సేవ చేసి వెళ్ళినట్లుగా మనము కూడా మన వ్యక్తిగత ఆలోచలను ప్రక్కకు పెట్టి, దేవుని చిత్తానుసారముగా, దేవుని నడిపింపును బట్టి, ఆత్మ దేవుని సహాయంతో మన తరము వారికి సేవ చేయాల్సిన బాధ్యత మనకున్నది. (అ.కా. 13:36-37) మనకు అప్పగించబడిన పరిచర్యను నమ్మకంగా చేయవలెనని దావీదు జీవితం ద్వారా ప్రోత్సహించబడుచున్నాము.


ఈ మధ్య కాలంలో సహవాసంలో లెక్కకు అనేక మంది ఉన్నా, సమయమిచ్చువారు, త్యాగపూరితముగా పనిచేయువారు కొద్ది మందే. ఈ కారణం చేత పరిచర్య చేసే వారిపైననే ఎక్కువ భారం పడడం, తత్ఫలితంగా సంఖ్యాపరంగా ఎక్కువ మంది విద్యార్థులను సంపాదించలేకపోతున్నాం. పరిచర్యలో నాణ్యత కూడ కరువగుచున్నది. ఈ విషయంలో ప్రతి ఒక్కరము దేవునికి లెక్క అప్పగించవలసియున్నది. యెహోవా కార్యమును అశ్రద్ధగా చేయువాడు శాపగ్రస్తుడగును గాక (యిర్మియా 48:10) అని వాక్యం సెలవిస్తుంది.

పరిచర్యలో మన పితురులు మనకందించిన మౌళిక విలువలు, దర్శనాన్ని మన జీవితాలలో కనుపరుస్తూ మనము యితరులకు మాదిరిగా బ్రతుకుదాం. మారుచున్న సమాజంలో మారని, దిగజారని విలువలతో యితరులను ప్రభావితపర్చుదాం. సహవాసంలో ప్రభువు కొరకు తగ్గించుకుంటూ, ఒకరినొకరు సహిస్తూ, ప్రేమిస్తూ, క్షమిస్తూ మరియు గౌరవిస్తూ ప్రభువులో ఒకరినొకరు కట్టుకుందాం. కలిసిమెలిసి జీవిస్తూ పరిచర్యలో సాగిపోదాం.

మరియొక ప్రాముఖ్యమైన విషయాన్ని మర్చిపోకూడదు. విద్యార్థి పరిచర్యలో సాగుచుండగా సాతానుడు పన్నే ప్రతి పన్నాగాన్ని వాడి ప్రతి కుతంత్రాన్ని వివేచనాత్మతో గుర్తెరిగి (ఎఫెసి 6:10-18) పౌలుగారు ఎఫెసీయులకు వ్రాసిన పత్రికలో చెప్పబడినట్లుగా వానిని ఎదుర్కొందాం. విజయాన్ని సాధిద్దాం. ఆసక్తితో ప్రార్థిద్దాం. వాడి కోట గోడలను కూల్చివేద్దాం. మన ప్రభువే మనకు మంచి మాదిరికాగా, సేవా నాయకత్వాన్ని ప్రదర్శిద్దాం. మన రాష్ట్రంలో 2019-'21 కాలం కొరకై మన పరిచర్యలో ప్రభువు అప్పగించిన ఆయా బాధ్యతలను ప్రార్థనాపూర్వకముగా స్వీకరించిన మన ప్రియ సహోదరి, సహోదరిల (మన నాయకుల) నిమిత్తము క్రమంగా ప్రార్థిద్దాం. ఒకరికొకరు సహకరించుకుంటూ కలిసి పనిచేద్దాం. జూన్ 28 నుండి 30 వరకు మన యుఇయస్ఐ-టియస్ స్టడీ సెంటర్ నందు జరుగు "లీడర్‌షిప్ ఓరియెంటేషన్ ప్రోగ్రాం"నకు అందరూ కార్యనిర్వాహక సభ్యులు, మరియు సీనియర్ అడ్వైజర్‌లు ప్రార్థనాపూర్వకముగా సిద్ధపడి తప్పక హాజరు కావలసినదిగా కోరుచున్నాను.

మన విమోచకుడైన ప్రభువు మనకు సహాయం చేయునుగాక. దేవుడు మనలనందరిని బలపరచి తన సేవకై వాడుకొనును గాక. మిమ్ములను మీ కుటుంబములను దీవించుగాక.

క్రీస్తు నందు మీ ప్రియ సహోదరుడు, యన్. సునీల్ కుమార్, అధ్యక్షులు, యుఇయస్ఐ-టియస్.




# Relevance of UESI Ministry

I sat down to write this article. Not knowing where to start, and how to go about the story line. I was just wondering, because the more I thought of the need for UESI in this country at this juncture, the more I became baffled and confused. Thoughts were heavy. Piercing my heart and my mind.

Just then I bumped into a video on facebook. Sonal Sharma, a young girl, recited her poem about what you need to teach the next generation.

The poem was bold and straight, no mincing of words. It was clear loud voice presenting the paradigm shift in perspective of this generation. For example, Ms Sharma, tells parents not to dodge words and cover the key issues of life under the carpet. Such as relationships, sex and gender preferences. She goes on to say, 'tell your girl that a woman can neither be pure not impure.' And she declares, 'a girl need not become a woman just because her body says so.' What a change. This is just a sparkling sample of the modern youth mindset.

Today the world has changed quite a bit. Today's students are living in a different world. A peep into their context will surprise us. They live in a global village. Their world is in the palm. Karlo Duniya Mutti mein, was a Reliance signage. Today its no more a wish. Its a stark reality. They have their world in their palm. They can connect with anyone, anywhere in the world. They can watch anything from anywhere in the world.

**This is their Context.**

Duniya hai mutti mein, per Dil tho pagal hai.

These students can connect with anyone across the globe, but behind the scenes are some heart wrenching realities, loneliness on the rise. Human frailties and helplessness

are demonically staring in the eye of every student. A step deeper into their hearts will reveal to us that this is the most wounded generation. Also this is the most confused generation.

As Jesse Jackson said, “Today’s students can put dope in their veins or hope in their brains. If they can conceive it and believe it, they can achieve it. They must know it is not their aptitude but their attitude that will determine their altitude.”

They are the achievers and the losers at the same time. “What shall it profit a man if he gains the whole world and yet loose his own soul,” said Jesus. Personality development classes, Skill development courses fail to fix the chasm.

Today’s Student faces challenges. Challenges that not just impact, but altar their lifestyle and more importantly their mindset. That is the big challenge. Today, their meanings are different. Their approaches are distorted. Their answers are deviant.

Because their context also involves forces from outside. Intellectual, Political and Religious. Most of the time, its all pseudo intellectualism, shallow political ideologies and blinding religious resurgence that is dominating the campus culture. Truth is twisted and the ideology is arm twisted. ‘Majority is right’ is the order of the day. For them, Faith is what can work. Human Freedom is up for sale. Ironically, freedom can be sold for anything that appeals. Sadly, these youngsters are ready to sell themselves for anything that appeals to their passions. Moral degradation is the fashion.

**How can we connect?**

If there was any need for UESI ministry, any time in history, its now more than ever. Question is can we connect to this generation. If UESI cannot connect with the students on the campus, probably that campus is going to be a parched land. Simple reason is, UESI was and is God’s Vision given to ordinary human beings. Its not Professor Enoch’s Vision. Of course it is in one sense. But it would be better for UESI to realise today, that it is God’s Vision for campuses in India.

Secondly, with all its history and growing numbers down the years, UESI is well placed to take up the Challenge. We have the call, commitment and the candescence. UESI is the salt of the Student world and the lamp that is put on the lamp stand. The purpose of our existence is the Student community which is facing the perils of this generation.

Thats why Dr. Sam Kamalesan once said, ‘EU is Jesus pervading the campus.’ The only reason for an EU Student to call himself an EU student is to make the light shine brighter on Campus posts, failing which darkness rules.

Thirdly, Today’s campus is tomorrow’s nation. If you want to see what kind of a Nation we are going to live tomorrow, you have to see today whats happening on campus, whats ruling the minds of the inmates. If only we change our

perspective, look beyond the faltering young people and gaze into the future, we wont be motivated to live for God's big dream.

Fourthly, each student on campus was in the list of those whose sins Jesus carried on the Cross. Each student for whom heaven is waiting. Each student our responsibility.

**What next?**

Firstly, UESI needs to become relevant. The Gospel message is eternal message. It can never become outdated. Its a living message. Hence, however rotten the campuses may be, the Gospel is the message for every situation and every student. If we fail to communicate, its not because the message became obsolete, but its our blindfolded ness, where we fail to see the reality and connect.

Secondly, UESI is called for a proactive ministry. Our EU students must be helped to raise the benchmark, in their studies, mannerisms, connections and being contextual. Its an undeniable fact that UESI is not able to reach out to some sections of the student community. Such as, the natives. Its surprising, that this is not just in the cities, its in the towns too. Some how we have to help our EU students to stand up to this challenge.

Thirdly, EU student should raise prophetic voice on the campuses. Prophetic, doesn't mean future telling. It means making the campus hear what God is to say in any given situation. Can our EU Students raise to that level where the other students will rely on and look forward to the wise words that come from the EU Students?

Fourthly, UESI has to raise the bar, in whatever we do. We got to make our Bible Studies more resonating. Each Bible study must create ripples that will touch shores, starting from the core of a being. Organising the events must be on par with any programs that the students taste anywhere else, but with the caution of not diluting the gospel or testimony.

Fiflthly, Each EU has to turn to be a hospital on campus. Not a hotel, where we meet once in a week, have some goody goody time and leave. An EU should be a recognised clinic, figuratively speaking. All those students who are hurting and are trying to end their lives must find EU as the place where their wounds can be healed. That calls for a greater call, clarity and commitment.

Finally, UESI as family of both students and graduates, all that is said above is applicable to EGFs. Please replace EU with EGF and Campus with Office or Neighbourhood.

Being an Indian, its our duty and responsibility to build a better future for this country. UESI is more relevant than any other, in serving the student community. Therefore brethren, Proverbs 24:11 and 12.

**Bro. John Christopher, Secunderabad.**

– వాక్యాధారం

# నేను నా తరానికి, రాబోయే తరాలకు ఆశీర్వాదకరంగా!



"నిన్ను గొప్ప జనముగా చేసి నిన్ను ఆశీర్వదించి నీ నామమును గొప్ప చేయుదును, నీవు ఆశీర్వాదముగా నుందువు. నిన్ను ఆశీర్వదించువారిని ఆశీర్వదించెదను. నిన్ను దూషించు వారిని శపించెదను. భూమి యొక్క సమస్త వంశములు నీయందు ఆశీర్వదించబడును." (ఆది 12:2,3) దేవుడు అబ్రాహామును పిలిచి తనను తన తరాలను ఆశీర్వదించాడు.

**దేవుని మాటను అబ్రాహాము నమ్మాడు.**

అబ్రాహాము ఈ మాటను నమ్మినప్పుడు, ఏ ప్రదేశమునకు వెళ్ళవలెనో తెలియదు. దేవుడు చెప్పినట్లు మాటకు లోబడి వెళ్ళాడు. అబ్రాహాము విశ్వాసము చాలా గొప్పది. అననుకూల పరిస్థితులలో దేవుని నమ్మాడు. అది అతనికి నీతిగా ఎంచబడింది. మనం యుఇయస్ఐ సభ్యులుగా, దేవుని బిడ్డలముగా చదువు రీత్యా, ఉద్యోగరీత్యా ఆయన చూపించే ప్రాంతాలకు వెళ్తున్నామా? చదువు ఒకచోట, ఉద్యోగం, కుటుంబము ఒకచోట, సేవ వేరొకచోట చేస్తున్నామా? నేను దేవుని తెలుసుకొని రక్షణలో ఎదుగుతూ 1978–'81 వరకు డిగ్రీ చదువు కొరకు నంద్యాల నుండి విజయవాడ వెళ్ళాను. అప్పుడే ఆత్మీయంగా బలపడి విద్యార్థి పరిచర్య దర్శనం సొంతం చేసుకున్నాను. తరువాత బ్యాంకు ఉద్యోగిగా 17 సం॥లు ఆంధ్రప్రదేశ్‌లో, 18 సం॥లు తెలంగాణాలో, ఏప్రాంతానికి బదిలీ అయితే ఆ ప్రాంతానికి, చిత్తూరు నుండి అదిలాబాద్ వరకు కుటుంబంతో కలసి వెళ్ళాను. విద్యార్థి పరిచర్యలో ఎంతోమంది విద్యార్థులను, కుటుంబాలను కట్టగలిగాము, బలపరిచాము. మేము బహుగా ఆశీర్వదించబడ్డాము. ఇతరులకు ఆశీర్వాదకరంగా ఉన్నాము.

**చొరవచూపుట :**

లోతు సేవకులకు, అబ్రాహాము సేవకులకు విభేదములు వచ్చినప్పుడు అబ్రాహాము చొరవతీసుకొని పరిష్కరించాడు. ఇయు విద్యార్థిగా, ఇజియఫ్ సభ్యునిగా మన పరిచర్యలో, ఉద్యోగములో విభేదాలు వచ్చినపుడు ఏమి చేస్తున్నాము? ఎటువైపు చూస్తూ ఉన్నాము. అబ్రాహాము వలే చొరవ తీసుకొని ఒక అడుగు ముందుకు వేద్దాం. అది 1986వ సంవత్సరం. నేను చిత్తూరులో పని చేసే రోజులు. మా తమ్ముడు దేవుని నమ్ముకున్నాడని ఇంటినుంచి మా అన్నయ్య వెలి వేశాడు. అది తెలుసుకుని వెళ్ళి ఉన్న రెండు ఇళ్ళు, భూమి వారిద్దరికి సమానంగా ఇచ్చాను. నేను ఏమీ తీసుకొనలేదు. అందరూ ఆశ్చర్యపోయారు. నేను నమ్మిన దేవుడు తక్కువ చెయ్యడు అని చెప్పాను. ఆయన నాకు ఏమీ తక్కువ చేయలేదు. వారికి, ఇతరులకు ఆశీర్వాదంగా ఉంచాడు.

**ఆతిథ్యమిచ్చుట :**

ఆతిథ్యం ఇవ్వడంలో అబ్రాహాము చూపిన శ్రద్ధ, ఆసక్తి, ఆప్యాయత ఎంతో ప్రశంసించ తగినది. ఆతిథ్యం విషయాన్ని వివరిస్తూ మనం ప్రసంగాలు బాగానే చేస్తాం. కానీ వ్యక్తిగత జీవితంలో యుఇయస్ఐ బిడ్డలముగా ఎంతవరకు పాటిస్తూ, అమలు చేస్తున్నాము. అవి నా డిగ్రీ చదివే రోజులు.

షూస్ కొనడానికి ఇంటినుంచి డబ్బులు వచ్చాయి. అయితే ఒక ఇంటర్‌మీడియేట్ చదువుతున్న విద్యార్థి చెప్పులులేకుండా మండుటెండలో కాలేజీకి రావడం గమనించాను. నేను షూస్ కొనడం మాని, అతనికి చెప్పులు కొని ఇచ్చాను. ఆ స్టూడెంట్‌తో అతని తల్లితండ్రులతో కలసి సంతోషించాను. ఈనాడు ఆతిథ్యం అంటే బిరియానీ, ఇంకా ఏవేవో అప్పుచేసి పెట్టటం, ఇవ్వడం పరిపాటి అయింది. కానీ అవసరాలు ఎరిగి మనకు ఉన్నదానిలోనే ఇవ్వడం నేర్పించాలి. అది వాక్యానుసారం, మరియు హృదయపూర్వక స్పందన అవుతుంది. అలా చేస్తే మనం వారికి, వారు ఇతరులకు ఆశీర్వాదకరమవుతారు.

**ప్రార్థనా వైఖరి :**

నేను చేయబోవు కార్యమును అబ్రాహాముకు దాచెదనా? (ఆది 18:17) అబ్రాహాము ప్రార్థనలో దేవునితో తెగించి మాటలాడినాడు. నశించిపోయే ఆత్మలపట్ల మన తెగింపు ఎలా ఉంది? ఉపవాస ప్రార్థన మన వ్యక్తిగత, కుటుంబ, పరిచర్య జీవితంలో ఎలా ఉంది? నా 41 సంవత్సరాల యుఇయస్ఐ పరిచర్య జీవితంలో, ఉద్యోగ బదిలీ విషయంలో ఉపవాసాలు ఉండి ప్రార్థించుట ద్వారా అనేక విషయాలు దేవుడు బయలుపరిచాడు. అది 1988. ఇంకా ఒకటిన్నర సంవత్సరం ఈ పట్టణంలో ఉంచుతాను అని దేవుడు వాగ్దానం చేశాడు. కానీ V. కోట బదిలీ కావలసివచ్చింది. కానీ సరిగ్గా ఒకటిన్నర సంవత్సరం తరువాత చిత్తూరు నుండి అదిలాబాద్ జిల్లాకు బదిలీ అయింది. ఈ బదిలీ సమయంలోనే వాగ్దానం ప్రకారం కుమారుడ్ని దేవుడు అనుగ్రహించాడు. అందుకే కుమారునికి ఇస్సాకు అని నామకరణం చేసాము. ఇది మచ్చుకు ఒక ఉదాహరణ.

**దేవుడే చూచుకొనును.**

తనకు ఒక్కడైయున్న కుమారుడు ఇస్సాకును దేవుడు అర్పించమని కోరినపుడు మారుమాట్లాడకుండా అర్పించాడు. ఆయన అడిగినా, అడగకపోయినా అర్పించే విషయంలో మనం ఎలా ఉన్నాము. మన కుటుంబ జీవితంలో, సేవా జీవితంలో దేనిని దాచుకొనక దేవుని పిల్లలముగా సమర్పించగలుగుతున్నామా ? అదే విధముగా దేవునిపై ఆధారపడుగలుగుచున్నామా? ఈ లోక మర్యాద చొప్పున నడుచుకొనుచున్నామేమో ఆలోచించుకుందాము. అబ్రాహాము వలే జీవించుదాము. అనేకులకు ఆశీర్వాదకరంగా ఉందాము. మనం, మన విద్యార్థులు మనం పనిచేసే స్థలములో, కళాశాలలో పరిచర్యలో, సంఘంలో అనేకులకు ఆశీర్వాదకరముగా మన ప్రభువు మనలను ఆశీర్వదించునుగాక.

– సహో. యం. ఓబులాపతి, బి.హెచ్.ఇ.యల్ జోన్, రంగారెడ్డి

## నా సాక్ష్యం

Continue...

వైపు చూచినపుడు 1 కొరింథి 1:26 ద్వారా "...మిమ్మును పిలిచిన పిలుపును చూడుడి... మీలో లోకరీతిని జ్ఞానులనైనను ... పిలువరాలేదు." అని మాట్లాడాడు. నా అనుమానాలను తొలగించాడు.

నా చదువు పూర్తయింది. కర్నూలులోని ఒక కళాశాలలో జూనియర్ లెక్చరర్‌గా చేరాను. కొద్దిరోజులే పని చేశాను. ప్రతికూల పరిస్థితులు ఎదురయ్యాయి. కారణం తెలియదు. ప్రభువే అనుమతించాడనుకొని అక్కడినుండి వచ్చేశాను.

ప్రభువు నన్ను పూర్తికాల పరిచర్యకు పిలుస్తున్నావుంటే టెంట్‌మేకర్‌గా వెళ్ళాలని నిశ్చయించుకుని ప్రభువును అడిగాను. 11 తిమోతి 4:5 ద్వారా "...సువార్తికుని పని చేయుము, నా పరిచర్యను సంపూర్ణముగా జరిగించుము." అని మాట్లాడాడు. పూర్తికాల పరిచర్య విషయంలో మరొకసారి మాట్లాడమని దేవుని అడిగాను. మరునాడు ఆదివారం. చర్చికి వెళ్ళాను. 11 తిమోతి 4:5 ద్వారా తిరిగి దేవుడు మాట్లాడాడు. పూర్తికాల పరిచర్యకు దేవుడు పిలుస్తున్నాడని నిర్ధారించుకున్నాను. అయినప్పటికి ప్రభువు చెప్పిన మాటలను పెడచెవిన పెట్టి ఉద్యోగం చేయడానికి మహారాష్ట్ర వెళ్ళాను. అక్కడ ప్రభువు అ.కా 26:14 ద్వారా "మునికొలలకు ఎదురుతన్నుట నీకు కష్టమని" మాట్లాడాడు. ఆ మాటలకు నాకు భయం కల్గింది.

వెంటనే నా మెంటర్‌ను కలిసి ప్రభువు మాట్లాడిన విషయాలు చెప్పాను. ఒక నెలరోజులు ఇద్దరం కలిసి ప్రార్థించాము. దేవుని పనిచేయడం నీ జీవితంలో దేవుని చిత్తమని నా మెంటర్ అన్న ద్వారా తెలుసుకున్నాను. ఎవరి మధ్య పని చేయాలో కూడా దేవుడు స్పష్టంగా తెలియజేశాడు. అయన చిత్తం చొప్పున విద్యార్థుల మధ్య పని చేయాలని తీర్మానించుకొని గ్రాడ్యుయేట్ హెల్పర్‌గా గద్వాల్ లో పరిచర్య చేసాను. ప్రస్తుతం నేను స్టాఫ్ కో ఆర్డినేటర్‌గా జూన్ 2019 నుండి యు.ఇ.యస్.ఐ – టియస్‌లో పని చేయడానికి దేవుడు నాకు అమూల్యమైన అవకాశాన్నిచ్చాడు. దేవునికి స్తుతులు.

– సహో. నెహెమ్యా, మహబూబ్‌నగర్.




– ఫోకస్



# చరిత్ర పుటల్లో జనగాం

వరంగల్ ఇయు, ఇజిఎఫ్ దృష్టి కేంద్రీకరించిన ప్రాంతం జనగాం. ఈస్ట్ తెలంగాణా రీజియన్‌లోని వరంగల్ జిల్లాలో ముఖ్యమైన పట్టణాలలో ఇది ఒకటి. క్రీస్తు జ్యోతి ఇంజనీరింగ్ కళాశాల ఇక్కడ ఒక ప్రాముఖ్యమైన విద్యాకేంద్రము. ఇటీవల కాలంలో అనేక అవరోధాలున్నప్పటికి దేవుడు ఈ ప్రాంతంలోని విద్యార్థులను రక్షణలోనికి నడిపించడానికి ద్వారాలు తెరిచాడు. తొమ్మిది జూనియర్ కళాశాలలు, ఐదు డిగ్రీ మరియు పి.జి. కళాశాలలు, మూడు బిఇడి కళాశాలలు, రెండు ఇంజనీరింగ్ కళాశాలలు, రెండు పాలిటెక్నిక్ కళాశాలలు ఉన్నాయి. 15000 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.

క్రీస్తు జ్యోతి ఇంజనీరింగ్ కళాశాల, ప్రభుత్వ వసతి గృహంలోని కొంతమంది విద్యార్థులతో పరిచయం ఏర్పడింది. వసతి గృహంలో విద్యార్థులు బైబిల్ స్టడీస్‌కు హాజరు కావడానికి ఆసక్తి చూపుతున్నారు. వసతి గృహం అధికారులతో సంప్రదించి తమ వసతి గృహంలో బైబిల్ స్టడీ నిర్వహించుటకు అనుమతి కొరకు ప్రయత్నిస్తున్నారు. వీరి ద్వారా ఇతర విద్యార్థులతో పరిచయం ఏర్పరచుకొనుటకు దేవుని ప్రార్థించుచున్నాము.

విద్యార్థులను క్రీస్తు సువార్తతో సంధించుటకు కొన్ని అవరోధాలు ఈ ప్రాంతంలో ఉన్నాయి. ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్న ఆంక్షల కారణంగా స్వేచ్ఛగా వెళ్ళలేకపోతున్నాము. వరంగల్ నుండి వెళ్ళుటకు 50 కి.మీ ప్రయాణించవలసిన అవసరం ఉంది. వరంగల్ విద్యార్థులకు ఇది ఖర్చుతో కూడిన పని. స్థానికంగా సీనియర్ విద్యార్థులు కానీ, గ్రాడ్యుయేట్లు కానీ ఎవరూ లేకపోవడం ఒక ప్రధాన సమస్య.

ఈ ప్రాంతంలో విద్యార్థుల మధ్య పరిచర్య ప్రారంభించుటకు కొన్ని ప్రణాళికలు వేయబడ్డాయి. కొంతమంది విశ్వాస విద్యార్థులను బైబిల్ స్టడీ తీసుకొనునట్లు సిద్ధపరచి నవంబరు, డిశంబరు నెలలలో వారే బాధ్యత వహించునట్లు చేయడం. డిశంబరు'19లో మూడు క్రిస్‌మస్ ప్రోగ్రాములు స్థానిక విద్యార్థుల సహాయంతో నిర్వహించుట. ఈ విద్యాసంవత్సరం లోపల, ఉన్నటువంటి విద్యార్థులు, గ్రాడ్యుయేట్లు దర్శనాన్ని కలిగి పరిచర్యను సొంతం చేసుకొనునట్లు ప్రోత్సాహించుట.

రానున్న దినాలలో జనగాంలో విద్యార్థుల మధ్య బలమైన పరిచర్య జరుగునట్లు ప్రార్థించండి.

– సహో. డి. రాజేష్,
స్టాఫ్, వరంగల్





– ప్రత్యేకం

# భార్య భర్త - బాధ్యతలు
## (Wife and Husband - Responsibilities)

ఈ దినాల్లో భార్యాభర్తల సంబంధం ఓ జోకయ్యింది. పత్రికల్లో భార్యాభర్తల మీదొచ్చినన్ని జోకులు మరెవరిమీదా రాలేదేమో ! కానీ క్రైస్తవ సాక్ష్యానికి పునాది వివాహమే. పిల్లలు దేవుని భయభక్తుల్లో పెరగాలన్నా, చుట్టుప్రక్కలవారికి యేసుప్రభువుపై సదభిప్రాయం ఏర్పడాలన్నా క్రైస్తవ కుటుంబాలలో భార్య భర్తల మధ్య ప్రేమానురాగాలు స్పష్టంగా వ్యక్తీకరింపబడాలి.

దేవుని గ్రంథం (బైబిల్) భార్యభర్తల విధులను గురించి ఎఫెసీ 5:22-23, 1 పేతురు 3:1-7, వాక్యభాగాలలో విపులంగా తెలియజేస్తుంది.

**భర్తగారూ!... మీ కోసం**

**1. నాయకుడైయుండాలి :**

భర్త ఆజ్ఞలను జారీచేసే సైనికాధికారివలె కాక, భర్త, క్రీస్తు సంఘమును ప్రేమించినట్లు, మృదువుగా, కనికరముతో, ప్రేమించే మంచి నాయకునిగా ఉండాలి. అప్పుడే భార్యకు కావల్సిన భద్రతను తాను ఇవ్వగలుగుతాడు. ప్రభువైన క్రీస్తు చాలా ఖచ్చితమైన వారైనా, సంఘాన్ని ఇనుపహస్తంతో పరిపాలించడం లేదు. భర్త కూడా అలాంటి ప్రేమ పూరిత నాయకత్వం కలిగి ఉండాలి.

**2. భార్యను ప్రేమించాలి (ఎఫెసీ 5:25) :**

ఇది మనకిష్టమైతే చేసేదీ, లేదంటే మానేదీ కాదు. ప్రేమ భావోద్రేకం కాదు. ఇది దేవుని ఆజ్ఞ. క్రియా సహితమైంది. ప్రేమించే వ్యక్తి కోసం ఆ వ్యక్తి యొక్క అత్యుత్తమ లాభాన్ని మనస్సంతటితో ఆకాంక్షించే 'అగాపే' ప్రేమ ఇక్కడ అవసరం. "నేను నిన్ను ప్రేమిస్తున్నాను" అనే మాటలను అర్థవంతంగా భార్యకు తెలియజేసి ప్రేమలో ఆమెను సంపూర్ణంగా నమ్మడం కూడా ఇమిడి ఉంది.

**3. ఆత్మీయ విషయాల్లో భార్యను నడిపించాలి (1 కొరింథీ 14:5):**

భార్య తన కుటుంబ పనుల మధ్య బిజీగా ఉన్నప్పటికీ, దేవునికి సమీపంగా రావడానికి భర్త సహకరించాలి. ఎఫెసీ 5:26లో భర్త కూడా ప్రభువైన యేసుక్రీస్తు వలె, ఆయన సంఘాన్ని పవిత్రపరచినట్టు, తమ భార్యలను పవిత్రపరచే వారై యుండాలని తెలియజేస్తుంది. వాక్యాన్ని పఠిస్తూ, ప్రార్థిస్తూ, ఆత్మీయ పరిపక్వత కలిగి దేవునిలో ఎదిగినప్పుడే, భార్యలను నడిపించగలిగే స్థితిలో భర్త ఉంటాడు.

**4. నిర్ణయాలు చేసే బాధ్యత :**

భార్యకు భర్త శిరస్సు. ఆలోచించడం, నిర్ణయాలు చేయడం శిరస్సు పని. కొందరు భర్తలు ఈ బాధ్యతను విస్మరించి నిర్ణయాలు తీసుకొనే బాధ్యతను భార్యల మీదికి త్రోసివేస్తారు. చివరకు రాను రాను ఇది ఒక అలవాటుగా మారి, ప్రతి నష్టానికీ భార్యే కారణమని నిందిస్తారు. ఆదాము, హవ్వల సందర్భంలో హవ్వ మొదట పాపం చేసినప్పటికీ, దేవుడు ఆదామునే సంజాయిషీ అడగడం జరిగింది. కాబట్టి, కుటుంబంలో తీసుకొనే ప్రతి నిర్ణయానికి దేవునికి లెక్క చెప్పవలసింది భర్తే.

**5. భద్రత కల్పించాలి :**

భర్త, తనను రక్షించుకోవడం కంటే భౌతిక, మానసిక ఆత్మీయ ప్రమాదాలనుండి భార్యకు భద్రత కల్పించాలి. సంఘాన్ని రక్షించడానికి ప్రభువు తన ప్రాణాన్ని అర్పించారు. భార్య ఎదుర్కొంటున్న ఒత్తిడి నుండి ఆమెను కాపాడి, విశ్రాంతిని హాయిని పొందగలిగే వాతావరణం కల్పించాలి. ఆది 12:18, 20:2లో అబ్రాము తన భార్యను చాలా ప్రమాదానికి వదిలివేసినట్లు కనబడుతుంది. అలా కాకుండా, తన స్వంత భద్రత కంటే భార్య భద్రతకు (అత్తమామల వేధింపుల నుండి, ఉద్యోగంలోని ఒత్తిడుల నుండి, పిల్లల పెంపకంలో ఎరుదయ్యే సమస్యల నుండి) ప్రాధాన్యతనివ్వాలి.

**6. భార్యతో సమయం గడపాలి :**

భార్య విషయాలలో ఆసక్తిని కనబరుస్తూ అర్థవంతమైన సంభాషణలతో ఆమె అవసరతలను గూర్చి సమస్యలను గూర్చి, ఇబ్బందులను గూర్చి చర్చించాలి. కొందరు స్నేహితులతో, ఇతరులతో సమయం గడుపుతారు. న్యూస్ పేపర్ పూర్తిగా చదివేస్తారు. టివి చూస్తారు. కానీ భార్యతో ఏకాంతంగా గడపటానికి వారికి సమయమే ఉండదు. భార్యతో పారదర్శకంగా ఉండాలి. నాణ్యత కలిగిన సమయం గడపాలి. కలసి ప్రార్థన చేయాలి. ఆమె చెప్పే విషయాలను ఆసక్తిగా శ్రద్ధగా వినాలి. భార్య అవసరతలను గుర్తించి తదనుగుణంగా పరిష్కారమార్గాలు వెదకాలి.

**7. ఆమెను గౌరవించాలి (1 పేతురు 3:7) :**

చాలామంది భర్తలు, తమ భార్యలను గూర్చి తేలికగా మాట్లాడుతారు. వారికి భార్యను గౌరవించడం, కష్టతరమైన విషయం. స్త్రీలు బలహీనమైన ఘటాలు అంటే, పురుషులకన్నా తక్కువ వారని కాదు. చాలా సున్నితమైన వారని అర్థం. పది మంది మధ్య హేళన చేయకూడదు. ఎంతో గౌరవంగా చూడాలి. ఆమెను 'రాణి' వలె చూస్తే, ఆమె తన భర్తను 'రాజు' వలె చూడటం చాలా సులభంగా చేయగలుగుతుంది.

**8. ఆమెను పోషించి, సంరక్షించాలి :**

శారీరక, మానసిక, ఆర్థిక అవసరములను గుర్తించి, వాటిని సమకూర్చాలి. ఏ పరిస్థితుల్లోనూ ఆమె ఒంటరితనం, నిరాశ, నిస్పృహలకు లోనుకాకుండా చూసుకోవాలి. పూర్తిగా ఆమె జీతం పైనే ఆధారపడకూడదు.

**9. ఆమె తప్పులను మన్నించగలగాలి :**

భార్యలు దేవదూతలు కారు. వంట ఆలస్యం కావడం, కూరలు రుచిగా లేకపోవడం, పిల్లలను సముదాయించక పోవడం వంటి పరిస్థితులను ఓపికతో, దయతో అర్థం చేసుకోవాలి. వెంటనే ఆమె మీద విరుచుకుపడకూడదు. ఆమెలోని అనేక మంచి విషయాలను గూర్చి మెచ్చుకోవాలి.

**10. ఆమెకు స్వాతంత్ర్యం ఇవ్వాలి :**

ఆమె అభిరుచులను, పద్ధతులను గౌరవించాలి. ఆమె స్వేచ్ఛగా వ్యవహరించడానికి అవకాశమివ్వాలి. తన చిన్న చిన్న అవసరాలకు వ్యయం చేసే ఆర్థిక స్వాతంత్ర్యం ఇవ్వాలి. ఆమెపై అదనపు బరువులు మోపకూడదు. ఆమె ఆలోచనలకు, సలహాలకు విలువనివ్వాలి. తన బలహీనతలను, అవసరములను సంపూరకం చేయడం కోసం దేవుడిచ్చిన ప్రత్యేకవరంగా ఆమెను గుర్తించాలి.

**భార్యగారూ!... మీ కోసం :**

**1. భర్తకు లోబడియుండాలి (1 పేతురు 3:11) :**

క్రీస్తు, తండ్రియైన దేవుడికి ఏవిధంగా లోబడియున్నారో, సంఘం క్రీస్తునకు ఎలా లోబడిందో అలాగే భార్య భర్తకు విధేయత చూపాలి. ఇది గుడ్డిగా, ఇష్టం లేకుండా, దిక్కులేదు కాబట్టి చేసే పని కాదు. సంపూర్ణ సంకల్పంతో, దేవుని ఏర్పాటును అంగీకరిస్తూ నెరవేర్చే కార్యం. దీనిలో హక్కుల ప్రస్తావన రాదు. భార్య ఒత్తిడికి గురి కాకూడదని, తృప్తిగా జీవించాలని దేవుడు మలిచిన మార్గం.

**2. సాటియైన సహకారిణి (ఆది 2:18) :**

దేవుడు హవ్వను సాటియైన సహాయంగా ఆదాము కొరకు సృష్టించారు. భర్తను అర్థం చేసుకొని అతని ఇష్టాయిష్టాలు తెలిసికొని, హృదయాన్నిచ్చి సహకరించాలి. కలిసి వాక్యాన్ని ధ్యానించడం, ప్రార్థించడంతో మంచి సహవాసాన్ని అందించాలి.

**3. తుది నిర్ణయాలు తీసుకొనే బాధ్యతను భర్తకివ్వాలి :**

భార్య నాయకత్వాన్ని తన చేతుల్లోకి తీసుకోకూడదు. స్త్రీ, పురుషులు సమానులు. కానీ వారు నిర్వర్తించే బాధ్యత విషయంలో తేడాలున్నాయి. అంతిమ నిర్ణయం చేయాల్సింది భర్త. మంచి ఆలోచన చేసి, సలహాలిచ్చి, సరైన నిర్ణయం తీసుకొనేలా భర్తకు ప్రోత్సాహమివ్వాలి.

**4. భర్తను గౌరవించాలి (ఎఫెసీ 5:33) :**

భర్తయందు భయము కలిగి యుండునట్లు చూసుకోవాలి. అంటే భర్తను హెచ్చించాలి. తనకంటే ఉన్నత స్థానంలో ఉంచాలి. మర్యాదను అందించాలి. మెచ్చుకోవాలి. కొందరు తమ భర్తలు చేసే ప్రతి పనిలో లోపాలెంచుతు, అతిగా విమర్శిస్తుంటారు. తన భర్తను ఎంత గౌరవిస్తే, ఆమె అంత గౌరవాన్ని సమాజంలో పొందగలుగుతుంది. తన పిల్లలు కూడా తండ్రిని, పెద్దలను గౌరవించడం నేర్చుకుంటారు.

**5. ఇంటి పనులు చక్కగా నెరవేర్చాలి :**

ఇంటిని చక్కగా తీర్చిదిద్దడం, పిల్లలను శుభ్రంగా ఉంచడం, మంచి వంటకాలు చేసి భర్తను, పిల్లలను తృప్తి పరచడం ఆమె విధులు. భర్త అప్పగించిన పనులు చక్కగా పూర్తి చేయాలి. సాధ్యమైనంతవరకు తాను అందంగా, నాజూకుగా ఉండటానికి ప్రయత్నం చేయాలి. అందుకోసం భౌతికమైన వ్యాయామం కూడా చేయాలి.

**6. భర్తను నమ్మాలి :**

భార్య, భర్తలు మధ్య అనుమానాలు, అపనమ్మకాలకు తావు లేదు. భర్త కదలికలపై రకరకాల ప్రశ్నలు వేసి విసిగించకూడదు. భార్యలకు తమపైనున్న నమ్మకమే భర్తలకు బలం.

**7. జ్ఞానవంతురాలుగా ఉండాలి (సామె 14:1) :**

జ్ఞానవంతురాలు తన భర్తను పిల్లను కట్టేదిగా ఉంటుంది. తన మాటలతో, పనులతో వారికి బోధిస్తూ, వారిని కనిపెడుతూ ధన్యురాలనిపించుకొంటుంది సామె 31:26-28. డబ్బు ఖర్చు విషయంలో కోరికలకంటే అవసరాలకే ప్రాధాన్యమివ్వాలి. ఆహార విషయాలో పోషక విలువలను గూర్చి తెలిసికొని ఉండాలి. ఆరోగ్య సూత్రలను పాటించగలగాలి. కొత్తవిషయాలను నేర్చుకుంటూ, భర్తతోపాటు ఎదగాలి. 'ఎప్పుడు ఇంటికి వెళదామా' అనే ఆనందకరమైన వాతావరణాన్ని ఇంటిలో సృష్టించాలి.

**8. మంచి సంభాషణకారిణిగా ఉండాలి:**

తన భావాలను చక్కగా భర్తకు తెలియజేయాలి. భర్త పనులు, పోరాటాలు, సమస్యలు, ఉద్యోగ విషయాలపై ఆసక్తి చూపాలి. బరువు, బాధ్యతల క్రింద భర్త నలిగిపోకుండా సానుభూతి, ఆదరణ చూపాలి. భార్య ఇచ్చే ధైర్యం, సలహాలు అతన్ని ఒక వీరునిగా నిలబెడతాయి. అంతేగాని సూటిపోటి మాటలతో భర్తను నిరాశపరచకూడదు.

**9. పిల్లల నిజస్థితిని భర్తకు తెలియజేయాలి :**

ఆమె పిల్లలతో ఎక్కువ సమయం గడుపుతుంది. కనుక వారి సమస్యలు, అభివృద్ధి, జీవనశైలి భర్తకు తెలియజేయాలి. వారి తప్పులను దాచి పెట్టకూడదు.

**10. సునిశితత్వం :**

భర్త యొక్క లైంగిక అవసరాలను గుర్తించగలిగిన సునిశితగుణం కలిగి తదనుగుణంగా స్పందించగలగాలి.

**11. దేవుని సేవలో సహకరించాలి :**

భర్త యొక్క సేవా బాధ్యతలలో ప్రార్థన ద్వారా ఆత్మీయ సహకారమివ్వాలి. విద్యార్థులు, గ్రాడ్యుయేట్ల కొరకు గృహాన్ని తెరచి ఉంచాలి. తన ఇంటిలో దేవుని సన్నిధి నిత్యము ఉండాలని, వచ్చిన ప్రతి వారు మేలు పొందాలని ఆశించాలి, విచక్షణా జ్ఞానం కలిగి ఆతిథ్యమివ్వాలి. విద్యార్థుల జీవితాలను కట్టే ప్రయత్నంలో భర్తతో కలిసి ప్రయాసపడాలి.

పైనున్న విషయాలను ఆచరించడానికి ప్రయత్నిస్తే భర్త త్యాగపూరితంగా ప్రేమించగలడు. భార్య ప్రేమపూరితంగా లోబడగలదు. మన యుఐఎస్ఐ-టి.ఎస్.లోని కుటుంబాలు ఈ అవగాహనలో ఎదిగినపుడు ప్రేమ, గౌరవం, శ్రద్ధ, భద్రత, విధేయత, ఆనందం, ఆహ్లాదం పొంగిపొర్లుతాయి. దేవుని ఆశీర్వాదాలు వెల్లివిరుస్తాయి.

**– సహోదరి డా. మెర్సీ సుజాతా మోషేబాబు,** సికింద్రాబాద్.

(క్రిస్టియన్ హోం డిపార్ట్‌మెంట్ యు.ఇ.యస్.ఐ-ఎ.పి. వారి అనుమతితో)




Name of the Book : **'Saved to Serve'**
Publishers : **Intervarsity Publisher India**
Prepared by : NEGF working Committee
Pages : 57
Cost : 40/-

Preface was given by Dr. Surendra Parmar our former General Secretary UESI. He noted that this book is a challenge to the graduates and motivate them across the country and continents in their calling to be servant leader in the ministry. In the editorial Sis Rachel C. Udaya Bharathi in her concluding words states that the book will spread the flame of our vision and bring each person to be a captive to the Lord. 'Saved to serve' is the user's manual to every graduate in the EGF. It has a brief history of EGF, Aims and Core values besides Organisational stuctures, Membership Role clarity etc.

A must for every graduate to read to add value to his /her ministerial skills.

For copies : I VP. India, 19/10 Millers road, Kilpauk, Chennai - 600010, Tamilnadu, India. **- VV Desk**

## వార్తలు (News)

- **జనవరి 17, 2018** ఎనిమిది సంవత్సరాల అసిఫాభాను అత్యాచారం, దారుణ హత్య కేసులో ముగ్గురికి యావజ్జీవ కారాగార శిక్ష, ముగ్గురికి ఐదేళ్ళ జైలు శిక్ష విధించబడింది.
- ఉపాధి హామీ పథకం అమలులో తెలంగాణా రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచేలా గ్రామీణాభివృద్ధి శాఖ చర్యలు తీసుకొంటోంది.
- బాధిత కుటుంబాలకు ఆపన్న హస్తం అందించే 'ఆపద్భంధు' పథకాన్ని పొడిగిస్తూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.
- స్టార్ క్రికెటర్ యువరాజ్ సింగ్ అంతర్జాతీయ మరియు ఐపియల్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు.




# నూతన కార్యవర్గం కోసం ప్రార్థించండి

## స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ

| | | |
|---|---|---|
| సహో. యన్. సునీల్ కుమార్, | హైదరాబాద్ | అధ్యక్షులు |
| సహో. ఎ.జె. ఆనంద్ రాజ్, | నిజామాబాద్ | సెక్రటరీ |
| సహో. జి. అనీల్ కుమార్, | రంగారెడ్డి | ట్రెజరర్ |
| సహో. జి. సుధీర్ కుమార్, | హైదరాబాద్ | స్టేట్ సెక్రటరీ |
| సహో. యు. జోసెఫ్ | ఎన్.టి.పి.సి. | రీజియన్స్ ఇన్‌చార్జి |
| సహో. యం. కోదండరామ్, | రంగారెడ్డి | డిపార్ట్‌మెంట్స్ |
| సహోదరి సి. డాలి దయానా, | హైదరాబాద్ | లేడి గ్రాడ్యుయేట్ |
| సహో. యం. ఓబులేసు | మహబూబ్‌నగర్ | స్టాఫ్ రిప్రజెన్‌టేటివ్ |
| సహో. డానియేల్ | వరంగల్ | స్టూడెంట్ మెంబర్ |
| సహో. శ్రీకాంత్ | సంగారెడ్డి | స్టూడెంట్ మెంబర్ |

## స్టాఫ్ డెవలప్‌మెంట్ కమిటీ

| | | |
|---|---|---|
| సహో. సి. రాములు | వనపర్తి | స్టాఫ్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు |
| సహో. టి.బి. ఫ్రాంక్లిన్ | హైదరాబాద్ | స్టాఫ్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు |
| సహోదరి లిల్లీ స్టాన్లీ జోన్స్ | మంచిర్యాల | స్టాఫ్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు |

## టి.యస్. - ఇజిఎఫ్ వర్కింగ్ కమిటీ

| | |
|---|---|
| సహో. కె. ఆడమ్ కుమార్ | కోదాడ – సెక్రటరీ, టి.యస్.–ఇజిఎఫ్ వర్కింగ్ కమిటీ |
| సహో. డేవిడ్ బొల్లంపల్లి | హైదరాబాద్ –సెంట్రల్ తెలంగాణా |
| సహో. జి. కిషోర్ | రంగారెడ్డి – సెంట్రల్ తెలంగాణా |
| సహో. టి. జీవరత్నం | కరీంనగర్, అదిలాబాద్ – నార్త్ తెలంగాణా |
| సహో. టి. డేవిడ్ | ఖమ్మం, వరంగల్ – ఈస్ట్ తెలంగాణా |
| సహో. అజయ్ కుమార్ | నిజామాబాద్, మెదక్ – వెస్ట్ తెలంగాణా |
| సహో. టి. డేవిడ్ | మహబూబ్‌నగర్, నల్గొండ – సౌత్ తెలంగాణా |
| సహోదరి ప్రతిమ జ్ఞానరాజ్ | లేడి గ్రాడ్యుయేట్ మినిస్ట్రీ |
| సహో. యన్. శ్రీనివాస్ | స్టాఫ్ రిప్రజెన్‌టేటివ్ |

## టి.యస్. - ఇజిఎఫ్ డిపార్ట్‌మెంట్స్

| | |
|---|---|
| సహో. యస్. శ్రీనివాసరావు | క్రిస్టియన్ హోం డిపార్ట్‌మెంట్ |
| సహో. బి. హనోక్ | చర్చ్ రిలేషన్స్ |
| సహో. యం. ఓబులాపతి | షెప్పర్డ్స్ సెల్ |

## సెంట్రల్ తెలంగాణా

| | |
|---|---|
| రీజనల్ కో–ఆర్డినేటర్ | సహో. బి. దేవరాజ్ |
| డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్ | హైదరాబాద్ – సహో. వై. సత్యవేలు |
| | రంగారెడ్డి – సహో. సి. శ్రీకాంత్ |
| స్టాఫ్ | హైదరాబాద్ – సహో. కె. గాబ్రీయేల్ |
| | రంగారెడ్డి – సహో. జి. సందీప్ |
| స్టాఫ్ కో–ఆర్డినేటర్స్ | వికారాబాద్ – సహో. సి.హెచ్. నాగరాజు |

| | |
|---|---|
| | రంగారెడ్డి – సహోదరి ఎలిజబెత్ సాలోమోన్ |
| | హైదరాబాద్ – సహో. రాజ్ కుమార్ |
| | యు.ఇ.యస్.ఐ–టి.యస్ స్టేట్ ఆఫీస్ – సహో. నెహెమ్యా |
| గ్రాడ్యుయేట్ హెల్పర్స్ | రంగారెడ్డి – సహో. సి.హెచ్. కృపారావు |
| | హైదరాబాద్ – సహోదరి క్రాంతి |

## వెస్ట్ తెలంగాణా

| | |
|---|---|
| రీజనల్ కో–ఆర్డినేటర్ | సహో. ఆర్. వినయ్ కుమార్ |
| డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్ | నిజామాబాద్ – సహో. జి. మహారాజ్ |
| | మెదక్ – సహో. పి. నరేంద్ర |
| స్టాఫ్ | కామారెడ్డి – సహో. కె. రవికుమార్ |
| | సంగారెడ్డి – సహో. సి.హెచ్. ప్రభాకర్ |

## ఈస్ట్ తెలంగాణా

| | |
|---|---|
| రీజనల్ కో–ఆర్డినేటర్ | – |
| డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్ | ఖమ్మం – సహో. దయాకర్ |
| | వరంగల్ – సహో. యం. అనీల్ |
| స్టాఫ్ | సహో. రాజేష్ దాసరి |
| స్టాఫ్ కో–ఆర్డినేటర్ | సహో. ఎల్. శ్రీధర్ |

## నార్త్ తెలంగాణా

| | |
|---|---|
| రీజనల్ కో–ఆర్డినేటర్ | సహో. కె. శ్రీనివాస్ |
| డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్ | అదిలాబాద్ – సహో. లూథర్ కింగ్ |
| | కరీంనగర్ – సహో. డి. రాము |
| స్టాఫ్ | కరీంనగర్ – సహో. ఎన్. మోహన్ |

## సౌత్ తెలంగాణా

| | |
|---|---|
| రీజనల్ కో–ఆర్డినేటర్ | సహో. వెంకన్న |
| డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్ | నల్గొండ – సహో. సి.హెచ్. రాబర్ట్ |
| | మహబూబ్‌నగర్ – సహో. వెంకస్వామి |
| స్టాఫ్ | మహబూబ్‌నగర్ – సహో. ఓబులేసు |
| | నల్గొండ – యన్. శ్రీనివాస్ |

## డిపార్ట్‌మెంట్ సెక్రటరీలు

| | |
|---|---|
| ప్లానింగ్ మరియు ఇవాల్యుయేషన్ | సహో. ఆర్.జె. ప్రకాష్ |
| ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ | సహో. యం. బాబి |
| ప్రాపర్టీ | సహో. కె. మధు కిరణ్ |
| కెరీర్ గైడెన్స్ | సహో. ఇ.ఎ. పరంజ్యోతి |
| ఇవాంజెలిజం & టెస్టిమొని | సహో. కె. హరిబాబు |
| మిషన్స్ | సహో. కె. ఎల్లాస్వామి |
| ఆడియో విజువల్ | సహో. కె. రాజ్ కుమార్ |
| లిటరేచర్ | – |
| గర్ల్స్ మినిస్ట్రీ డిపార్ట్‌మెంట్ | సహోదరి రూత్ వినయ్ |

"నన్ను బలపరచు వానియందే నేను సమస్తమును చేయగలను" – ఫిలిప్పీ 4:13

## మన వారసత్వం

Continue...

ప్రభువును ఎరుగని వారు ఇ.సికు రాకపోయినా ఉన్నవారే మళ్ళీ నేర్చుకుంటారు లే అని సర్దుకుపోవడం. గ్రాడ్యుయేట్లుగా మీరు మమ్మల్ని కలిసి ఎంకరేజ్ చేసినట్లు మేం చేయలేక పోతున్నాం. తీరికలేని ఆఫీసు పనులు, ఇంకేవైనా కావచ్చు. ఇంకా చెప్పాలంటే అప్పటి తృష్ణ నాలో లేదు. సక్రమంగా జరుగని ఇ.జి.యఫ్‌లు, క్రమంగా క్వయిట్ టైం చేసుకోలేక పోవడం, ప్రార్థనకు సరైన సమయం ఇవ్వక పోవడం ఇవన్నీ కారణాలే. అన్నా! ఒక్క మాటలో చెప్పాలంటే నేనే కాదన్నా అందరి పరిస్థితి ఇంతే. వాక్య కేంద్రిత జీవితాలు లేవు. 'కోర్ వ్యాల్యూస్' గురించి పట్టీ తయారుచేసి సెమినార్లు, టీచింగ్ ప్రోగ్రాంలో మాట్లాడటం తప్ప ఆ విలువలు జీవితాల్లో కన్పించడం లేదు. ఒక సమావేశంలో డేవిడ్ జయకుమార్ అన్న చెప్పిన మాటలు గుర్తొస్తున్నాయి. నేడు గ్రాడ్యుయేట్లు ఇ.జి.ఎఫ్ లకు హాజరవుతూ వాక్యపు వెలుగులో తమ జీవితాలను సరిచేసుకోవడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు అనే మాట నేటి పరిస్థితులకు అద్దం పడుతుంది. సచ్ఛీలత కరువైన నాయకులు వారితో మనలేని కొనసాగలేని పరిస్థితులు నవతర నాయకత్వాన్ని భుజం తట్టి, స్థైర్యం నింపే పెద్దవారు కరువయ్యారు. మన పితరులు మనకందించిన ఈ దర్శనం దేవుడు, వారు ఆశించినట్లు కొనసాగుతుందా? అని అనిపిస్తూ వుంటుంది అన్నాడు కర్చీఫ్‌తో కళ్ళు తుడుచుకుంటూ శ్రీనివాస్.

అలా శ్రీనివాస్‌ను చూస్తుంటే బాధ... జాలి... బాధ్యత కల్గింది సురేశ్‌కు. శ్రీనివాస్‌కున్న అవసరతను గుర్తించగలిగాడు. గతం ప్రస్తుతాన్ని ప్రభావితం చేయాలి. భవిష్యత్ కోసం బలోపేతం చేయాలి. గత వైభవాన్ని తలచుకుంటూ ప్రస్తుతాన్ని విస్మరిస్తే అవి ప్రగల్భాలు అవుతాయి. గతం మనలను వెన్నుతట్టి లేపి ప్రస్తుత కర్తవ్యాన్ని గుర్తుచేసి కార్యోన్ముఖుల్ని చేయాలి. గతం నుంచి పాఠాలు నేర్చుకుని, స్ఫూర్తిని తెచ్చుకోవాలి. గడచిన కాలంలో **UESI** కు ఘనమైన చరిత్ర వుంది. అయితే **UESI** దర్శనాన్ని దేవుని దృష్టితో చూసి, ఆయన నమ్మకత్వాన్ని, ఆయన హస్తాన్ని అందిపుచ్చుకొని సాగితే ప్రస్తుత సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. మన పితరులైన దైవజనులు స్టెరట్, ఇనాక్, పి.సి.వర్గీస్, విశాల్ మంగల్‌వాడి, జోసఫ్ అభిషేకరావు, దీనబంధు, జయచంద్రన్ వంటి వాళ్ళు **UESI** కు అతిశయ కారణాలుగా నిలిచారు. సాక్షాత్తు దేవుడే ఈ ఉద్యమానికి ఊపిరి పోశాడు. ఈ పరిచర్యను స్థిరపరచి కొనసాగిస్తున్నాడు. ఆయన నమ్మకత్వము వల్లనే **UESI** ఎంతో ఘనత పొందింది.

'యెహోవ నమ్మకమైన వాడనియు, ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుడు నిన్ను ఏర్పర్చుకొనెననియూ రాజులు గ్రహించి లేచెదరు. అధికారులు నీకు నమస్కారం చేసెదరు. దేశమును చక్కపరచి, పాడైన స్వాస్థములు పంచి పెట్టుటకై నిన్ను కాపాడి ప్రజలకు నిబంధనగా నిలిపితిని' (యెషయా 49:7,8) దేవుని ఎనలేని నమ్మకత్వం మన విస్తారమైన బాధ్యతను గుర్తు చేస్తుంది. రాజకీయ, సామాజిక, ఆధ్యాత్మికంగా పాడైన భారతదేశాన్ని బాగు చేసే నవతరాన్ని విద్యార్థిలోకాన్ని మేల్కొల్పాలనే విషయాన్ని గుర్తు చేస్తోంది. వ్యక్తిగతంగా వెలుగుతూ, విద్యార్థి లోకాన్ని వెలిగిస్తూ దేవుడే ఊపిరిపోసి, జీవింపజేస్తున్న (దర్శనాన్ని) ఈ వారసత్వాన్ని భావితరాలకు అందిస్తూ... ఈ గొప్ప ప్రయాణంలో మంచి సాధనాలుగా వాడబడాలి అన్నాడు సురేశ్.

ఈ మాటలన్నీ ఆసక్తితో వింటూ తన వ్యక్తిగత జీవితంలోని, పరిచర్యలోని లోపాలను గుర్తిస్తూ వున్నాడు శ్రీనివాస్. మనసంతా బాధతోనూ, తెలియని ప్రశాంతతో నిండింది. ఇద్దరూ కలిసి చాలాసేపు ప్రార్థించారు. ఎన్నో విలువైన సలహాలు, సందేశాలు ఇచ్చాడు సురేశ్. అంది పుచ్చుకున్న వారసత్వాని నమ్మకంతో భావితరాలకు అందించాలి అన్నాడు భుజం తట్టుతూ. దేవుడు తనతో పనిచేస్తుండగా కర్తవ్యాన్ని గుర్తించి, ఊరికి బయలుదేరాడు శ్రీనివాస్.

– సహోదరి శ్యామలా కృపారావు,
ఏ.జి. జోన్, రంగారెడ్డి.


Hyderabad district family conference

**Hyderabad district family conference** held during 12th -14th of April at Sevabharath Jodimetla.17 families attended .Br.Sudheeranna shared in devotions about importance of serving god as a family and love towards spouse and Br.Vasanthakumar &Sis.Praneeta family shared aboutTouch points of love,Balancing family, Forgiveness in marriage,Sex – God's wedding gift, Making marriage affair proof,Ghildren-God's gift , teens - handle with care,and leaving a godly legacy and prayer of commitment and Br.sudharshan Anna shared about balancing family, work & ministry. All attended families took decisions and resolutions to lead the God designed family life.All glory to Jesus.



# జూన్ 2019
# ప్రార్థనాంశాలు

"…. ఆయన నీ మొఱ్ఱ విని నిశ్చయముగా నిన్ను కరుణించును, ఆయన నీ మాట వినగానే నీకు ఉత్తరమిచ్చును." – యెషయా 30:19

**సెంట్రల్ తెలంగాణా**

రీజనల్ కో–ఆర్డినేటర్: సహో. బి. దేవరాజ్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: హైదరాబాద్ – సహో. వై సత్యవేలు
రంగారెడ్డి – సహో. సి. శ్రీకాంత్
స్టాఫ్: హైదరాబాద్ – సహో. కె. గాబ్రియేల్
రంగారెడ్డి – సహో. జి. సందీప్
స్టాఫ్‌కో–ఆర్డినేటర్స్: వికారాబాద్ – సహో. సి హెచ్ నాగరాజు
రంగారెడ్డి – సహోదరి ఎలిజబెత్ సొలోమోన్
హైదరాబాద్ – సహో. రాజ్ కుమార్
యు.ఇ.యస్.ఐ–టి.యస్ స్టేట్ ఆఫీస్ – సహో. నెహెమ్యా
గ్రాడ్యుయేట్ హెల్పర్స్: రంగారెడ్డి – సహో. సి హెచ్ కృపారావు
హైదరాబాద్ – సహోదరి క్రాంతి

**వికారాబాద్ :**

డిగ్రీ సెమిస్టర్ పరీక్షలలో చందు, రాజ్ కుమార్, రవి మంచి ఫలితాలు పొందినందుకు, సహో. యాదగిరి వివాహం దేవునికి మహిమకరంగా జరిగినందుకు, సిస్టర్ పద్మజ తాను బోధించే బోధనాంశాలలో విద్యార్థులు మంచి మార్కులు సాధించినందుకు, కరుణాకర్ అన్న ప్రారంభించిన నూతన గృహ నిర్మాణమును బట్టి దేవుని స్తుతిద్దాము.

ఈ విద్యాసంవత్సర విద్యార్థి పరిచర్యలో దేవుని కృప కొరకు, ఇయు, ఇజిఎఫ్ సభ్యులందరూ దేవునితో అర్థవంతమైన సమయం గడుపుటకు, క్రమంగా ఇయు, ఇజిఎఫ్ నుండి స్టేట్‌కు, నేషన్‌కు కాంట్రిబ్యూషన్స్ పంపునట్లు ప్రార్థించండి.

**మహేశ్వరం :**

గడిచిన విద్యా సంవత్సరమంతా దేవుని సన్నిధి తోడుగా ఉన్నందుకు, విద్యార్థులు, గ్రాడ్యుయేట్లు, కుటుంబాలు ఆరోగ్యంగా ఉన్న దానిని బట్టి దేవుని స్తుతించండి.

క్రమమైన, అర్థవంతమైన బైబిల్ స్టడీస్ కోసం, సహోదరి బ్యూలా రామభద్ర ఆరోగ్యం కోసం, రానున్న విద్యా సంవత్సర విద్యార్థి పరిచర్య కోసం ప్రార్థించండి.

**బి.హెచ్.ఇ.యల్ :**

కుటుంబాల కోసం జరిగిన గాస్పల్ ఈవినింగ్‌ను బట్టి దేవుని స్తుతించండి.

సహో. కమాలాకర్ కుటుంబానికి దేవుడు అనుగ్రహించిన బాబును బట్టి దేవుని స్తుతిద్దాం, ఆరాధిద్దాం. కేన్సర్‌తో బాధపడుతున్న సహో. బ్రహ్మం గారి పిన్ని కోసం, సహో. మణికంఠ గారి మామయ్య విరిగిన కాలు స్వస్థత కోసం, క్రమంగా, అర్థవంతంగా బైబిల్ స్టడీస్ జరుగునట్లు, మైక్రోప్రేయర్ సెల్స్ క్రమంగా జరుగుటకు, ప్రేయర్ వాక్స్ కళాశాల ప్రాంగణాలలో జరుగునట్లు, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న గ్రాడ్యుయేట్లు ఉద్యోగం పొందునట్లు ప్రార్థించండి.

**రామాంతపూర్ :**

ఇంటర్ మీడియేట్ పరీక్షలలో 90% మార్కులు పొందిన సహోదరి లిడియాను బట్టి దేవుని స్తుతిద్దాం.

నూతన గ్రాడ్యుయేట్ల కోసం, విద్యార్థి చొరవ, నూతన ఇయు, ఇజిఎఫ్ కమిటీ ఏర్పాటు, హాస్టల్ నందు బైబిల్ స్టడీ ప్రారంభం, క్రమమైన, అర్థవంతమైన బాలుర బి.బి.యస్ కోసం ప్రార్థించండి.

**దిల్‌షుక్‌నగర్ :**

ప్రమాదబారిన పడిన సహో. జాన్ హనుమన్నకు దేవుడిచ్చిన స్వస్థత, ఆరోగ్యమును బట్టి దేవుని స్తుతించండి.

క్రమమైన, అర్థవంతమైన ఇయు, ఇజిఎఫ్,

బైబిల్ స్టడీస్, ప్రేయర్ వాక్స్, మైక్రో ప్రేయర్ సెల్స్ కోసం ప్రార్థించండి.

**హైటెక్ సిటీ :**

దేవుని నడిపింపు ఇఐఎఫ్, బైబిల్ స్టడీస్ జరుపుకొనుటకు దేవుడిచ్చిన వసతి, చేర్చబడిన నూతన గ్రాడ్యుయేట్స్‌ను బట్టి దేవుని స్తుతించండి.

నూతనగ్రాడ్యుయేట్ కుటుంబం వచ్చునట్లు, యువ గ్రాడ్యుయేట్లు వారి పరిచర్య, వారి భవిష్యత్తు కోసం, గర్ల్స్ బైబిల్ స్టడీ మరియు 2/2 ఏర్పాటు కోసం, మాసంలో ఒక పర్యాయం ఉపవాస ప్రార్థన, ప్రేయర్ వాక్స్ జరుగునట్లు, ప్రతినెల స్టేట్‌కు, నేషన్‌కు క్రమంగా కాంట్రిబ్యూషన్ పంపునట్లు, హైటెక్ సిటీ పరిధిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ, శ్రీ వెంకటేశ్వర ఫార్మసీ కళాశాల, శ్రీ వెంకటేశ్వర ఫైన్ ఆర్ట్స్ కళాశాల,
ఐఐటి, నీట్ కళాశాలలు మరియు మాదాపూర్‌లోని కార్పోరేట్ కళాశాలలలో కాంటాక్ట్స్ కోసం ప్రార్థించండి.

## ఈస్ట్ తెలంగాణా

రీజనల్ కో–ఆర్డినేటర్ –
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: ఖమ్మం – సహో. దయాకర్
వరంగల్ – సహో. యం. అనీల్
స్టాఫ్: సహో. రాజేష్ దాసరి
స్టాఫ్ కో–ఆర్డినేటర్ సహో. ఎల్. శ్రీధర్

**వరంగల్ :**

ఉన్నత చదువుల కోసం విద్యార్థులు దేవుని చిత్తానుసారంగా తీర్మానించుకొనుటకు, ఎల్.టి. క్యాంపుకు హాజరయిన విద్యార్థులు, వారి ఆత్మీయ జీవితం, ఎదుగుదల, నూతన విద్యా సంవత్సరంలో చురుకుగా, ఫలవంతంగా పాల్గొనునట్లు, ఔట్‌గోయింగ్ విద్యార్థుల భవిష్యత్తు, యస్.యం.టి.సి.కి హాజరయిన సహోదరి జ్యోతి, సహోదరి కీర్తనల పరిచర్య కోసం, ఇయు కమిటీ కోసం, విశ్వాస విద్యార్థులందరూ దేవునిలో బలంగా తమ విశ్వాసమును
స్థిర పరచుకొనునట్లు, స్థానిక గ్రాడ్యుయేట్ల కుటుంబాలు, పిల్లల చదువుల కోసం ప్రార్థించండి.

## సౌత్ తెలంగాణా

రీజనల్ కో–ఆర్డినేటర్: సహో. వెంకన్న
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: నల్గొండ – సహో. సి.హెచ్. రాబర్ట్
మహబూబ్‌నగర్ – సహో. వెంకస్వామి
స్టాఫ్: మహబూబ్‌నగర్ – సహో. ఓబులేసు
నల్గొండ – యస్. శ్రీనివాస్

**నాగర్ కర్నూలు :**

క్రమంగా మరియు అర్థవంతముగా ఇఐఎఫ్ బైబిల్ స్టడీస్ జరుగునట్లు, దేవుని జ్ఞానముతో ఇయర్ ప్లాన్ తయారు చేయుటకు ప్రేయర్ వీక్ కలిగియుండుటకు, సహోదరి గాయత్రి సుఖప్రసవం కోసం ప్రార్థించండి.

**కల్వకుర్తి :**

జూన్ 3వ తేదీన జరిగిన ప్రేయర్‌వాక్‌ను బట్టి దేవుని స్తుతిస్తూ, ఇఐఎఫ్, బైబిల్ స్టడీ ప్రారంభించుటకు, స్థానిక గ్రాడ్యుయేట్లు పరిచర్యలో చురుకుగా పాల్గొనునట్లు ప్రార్థించండి.

**గద్వాల్ :**

సహో. గోపాల్ 'చిల్డ్రన్ మినిస్ట్రీ' నిమిత్తం 'థాయ్‌లాండ్' వెళ్ళి క్షేమంగా వచ్చిన దాని బట్టి దేవుని స్తుతిస్తూ స్థానిక పరిచర్య కోసం ప్రార్థించండి.

**కొత్తకోట :**

గత సంవత్సరంలో జరిగిన పరిచర్య అంతటిని బట్టి స్తుతిస్తూ, స్థానిక విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, ఔట్‌గోయింగ్ విద్యార్థులయిన ప్రవళిక, ప్రియాంక, రాణి, ఇందుల భవిష్యత్తు, నూతన విద్యా సంవత్సరంలో జరుగునున్న ప్రేయర్‌వాక్స్, ప్రేయర్ వీక్, బైబిల్ స్టడీస్ కోసం ప్రార్థించండి. ఇయర్‌ప్లాన్ దేవుని చిత్తం చొప్పున తయారు చేయునట్లు మరియు ఇయు, ఇఐఎఫ్ బైబిల్ స్టడీస్ క్రమంగా అర్థవంతంగా జరుగునట్లు ప్రార్థించండి.

**మహబూబ్‌నగర్ :**

యస్.యం.టి.సి. మరియు సి.యం.టి.సికి హాజరయిన విద్యార్థులను బట్టి, కోటగిరి ఫ్యామిలీ కాన్ఫరెన్స్‌కు హాజరయిన కుటుంబమును బట్టి దేవుని స్తుతిస్తూ, మిషనరీ విద్యార్థిగా జబల్‌పూర్ వెళ్ళిన డా. సురేష్ కోసం, సహో. జాన్ కుటుంబం హైదరాబాద్‌కు బదిలీ అయినందుకు, వేసవి సెలవులలో గ్రాడ్యుయేట్లు, విద్యార్థుల గృహాలు దర్శించుటకు వారి వారి గ్రామాలకు వెళ్ళిన దానిని బట్టి దేవుని స్తుతించండి.

సహోదరి స్లెస్సర్ పరీక్ష వ్రాసి ఉత్తమ ఫలితాన్ని దేవుని నుండి పొందుటకు ప్రార్థించండి.

**వనపర్తి :**

నూతన ఇయు, ఇజిఎఫ్ కమిటీల కొరకు స్తుతిస్తూ వారు దేవుని చిత్తం చొప్పున పరిచర్య జరిగించుటకు ప్రార్థించండి.

స్థానిక పరిచర్య కొరకు, ఔట్‌గోయింగ్ స్టూడెంట్స్ భవిష్యత్తు, క్రమమైన, అర్థవంతమైన ఇబిఎస్, బిబిఎస్, ఇజిఎఫ్, బైబిల్ స్టడీస్ కోసం, స్థానిక గ్రాడ్యుయేట్లు పరిచర్యలో చురుకుగా పాల్గొనునట్లు స్థానిక పరిచర్య బలపడునట్లు,
దేవుని చిత్తంలో సంవత్సరిక ప్రణాళిక తయారు చేయుటకు ప్రార్థించండి.

## వెస్ట్ తెలంగాణా

రీజనల్ కో–ఆర్డినేటర్: సహో. ఆర్. వినయ్ కుమార్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: నిజామాబాద్ – సహో. జి. మహారాజ్
మెదక్ – సహో. పి. నరేంద్ర
స్టాఫ్: కామారెడ్డి – సహో. కె. రవికుమార్
సంగారెడ్డి – సహో. సి. హెచ్. ప్రభాకర్

**సంగారెడ్డి :**

గడచిన విద్యాసంవత్సరంలో జరిగిన పరిచర్య అంతటిలో దేవుని నమ్మకత్వమును బట్టి, సహో. గోపాల్ గారి పూర్తయిన గృహాన్ని బట్టి, జరిగిన వాలడక్టరీ ప్రోగ్రామును బట్టి, సహో. రాజ్ కుమార్ వివాహం, సహోదరి ఎస్తేర్‌తో జరిగిన ఏర్పాటును బట్టి స్తుతిస్తూ, సహోదరీలు సిప్పోరా, పార్వతి, లావణ్య, శ్రీజల సుఖప్రసవం కోసం, దత్తురెడ్డి వ్రాయనున్న పోలీస్ ప్రవేశ పరీక్షలో దేవుడిచ్చు ఫలితం కోసం ప్రార్థించండి. పరిచర్యలో సీనియర్ విద్యార్థుల చొరవ, ఔట్ గోయింగ్ విద్యార్థుల భవిష్యత్తు, నూతన ఇయు, ఇజిఎఫ్ కమిటీల కోసం, డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం, యౌవ్వన గ్రాడ్యుయేట్లయిన సుధాకర్, క్రిష్టోఫర్, వీరేశం, కుమార్‌ల వివాహాలు,
ఉద్యోగం కోసం, సహో. ప్రభాకర్ స్టాఫ్ కుటుంబం కోసం, గ్రాడ్యుయేట్లు యుఇయస్ఐ పరిచర్యలో అర్థవంతంగా పాలుపొందునట్లు, సహోదరి మమత వివాహం, క్రమమైన క్వయిట్ టైమ్, వ్యక్తిగత బైబిల్ పఠన కోసం, సహో. దేవదాసు తలపెట్టిన గృహ నిర్మాణం కోసం, యల్‌టి. క్యాంపుకు హాజరయిన విద్యార్థులు, వారు తీసుకున్న తీర్మానముల కోసం ప్రార్థించండి.

## నార్త్ తెలంగాణా

రీజనల్ కో–ఆర్డినేటర్: సహో. కె. శ్రీనివాస్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: అదిలాబాద్ – సహో. లూథర్ కింగ్
కరీంనగర్ – సహో. డి. రాము
స్టాఫ్: కరీంనగర్ – సహో. ఎన్. మోహన్

**కరీంనగర్ :**

21–27 మే 2019 తేదీలలో జరిగిన యల్‌టి క్యాంపును బట్టి స్తుతించండి.

11 మంది మొదటిసారిగా యల్‌టి క్యాంపుకు వచ్చిన విద్యార్థులు, వారి తీర్మానముల కోసం ప్రార్థించండి. నూతన రీజనల్ కో–ఆర్డినేటర్ సహో. కె. శ్రీనివాసరావు, నూతన జిల్లా కో–ఆర్డినేటర్ సహో. డి. రాము వారి పరిచర్య, ప్రయాణం, ప్రణాళిక కోసం ప్రార్థించండి.



Greetings in Jesus Name.
**Myrtle**, an English Bridge Course to foster graduates in the constituency was conducted during 11-14 May'19 in TS Study Center, Jinnaram, Hyd.
Bro. T B Franklin's Key-Note and constant mentoring was a boon. Bro. Ceaser and Bro John Sukumar gave good teaching that inculcated in the delegates the desire to learn English.
Bro. G Sudheer, State Secretary shared devotions n final challenge.
Bro Rajender, Co-ordinated and was directed by Bro Madhu.
Attended 35 delegates and were greatly benefited.
The program was closed with a surplus.
Thanks to the Executive Committee and all of you for praying.
God willing, we will conduct Myrtle - II to follow up the delegates.
Appreciate your prayers.
Thanks and regards,
**Param Jyothy, Secretary,**
Dept of Career Guidance, UESI-TS




# నా సాక్ష్యం

నాపేరు రఘుపతి. మాది వ్యవసాయ కుటుంబం. సెప్టెంబరు 2012లో యేసుక్రీస్తును నాస్వంత రక్షకునిగా అంగీకరించాను. మా స్వగ్రామం మహబూబ్‌నగర్ జిల్లాలోని చిన్న ఆముదాలపాడు. ప్రభువును అంగీకరించిన తరువాత నాపేరును నెహెమ్యాగా పిలవడం ఇష్టపడేవాడిని. మా కుటుంబంలో నేను అందరికంటే చిన్నవాడిని.

మాది హిందూ నేపథ్యం. నేను పుట్టిన తరువాత నా తల్లితండ్రులు క్రైస్తవ్యాన్ని యిష్టపడేవారు. కానీ రక్షణ అనుభవం మాత్రం లేదు. నేను డిగ్రీ చదువుచుండగా రక్షింపబడ్డాను. రక్షింపబడిన తరువాత నా జీవితంలో చాలా మార్పులను నేను గమనించాను. పాపపు పనులనుండి దూరం కావడం, ప్రార్థనా సమయం కలిగి ఉండటం ప్రధానమైన మార్పులు. నా ప్రార్థనా సమయంలో నీ పరిచర్యలో నన్ను వాడుకొనుమని అడిగేవాడిని. మనుష్యులను పట్టు జాలరిగా చేయమని, చిన్న వయస్సులో యిర్మీయాను వాడుకొన్నట్లు నన్ను వాడుకొనుమని అడిగేవాడిని. దేవుని వాక్యాన్ని చదువుతూ దేవునికి దగ్గరవుతూ దేవుని భారాన్ని అర్థం చేసుకొనేవాడిని. ఇతరులను రక్షణలోనికి నడిపించే సువార్త భారం దేవుడు నాలో కలిగించాడు. కొంతమంది విద్యార్థులను దేవుని సహాయంతో రక్షణ లోనికి నడిపించాను. దేవుడు, ఏమీ తెలియని నాకు అనేక విషయాలు తన వాక్యాల ద్వారా నేర్పడం నేను గమనించాను.

నేను డిగ్రీ మూడవ సంవత్సరం చదువుతున్నప్పుడు మైక్రోబయాలజీ లెక్చరర్‌గారు నన్ను ఇ.జె.మోజెస్ గారికి పరిచయం చేసారు. నేను ఇయుకు పరిచయం చేయబడ్డాను. మహబూబ్‌నగర్‌లో యంయస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ చదువుచున్న సమయంలో ఇయు సహవాసంలో ఎన్నో విషయాలు తెలుసుకున్నాను. దేవుని చిత్తం తెలుసుకోవడం, ఆయన ఎలా మాట్లాడుతాడో అర్థం చేసుకున్నాను.

నేను మిషన్స్ డిపార్ట్‌మెంట్‌లో స్టూడెంట్ మెంబర్‌గా ఉండడానికి దేవుడు నాకు అవకాశమిచ్చాడు. ఒకరోజు నా క్వయిట్ టైంలో లూకా 5:10 ద్వారా మనుష్యులను పట్టు జాలరివై యుందువని దేవుడు మాట్లాడాడు. పరిచర్య విషయం ఆలోచిస్తున్నపుడు ఆదికాండము 12:1 లో దేవుడు అబ్రాముతో మాట్లాడిన మాటల ద్వారా... నేను నీకు చూపించు దేశమునకు వెళ్ళుము అని మాట్లాడాడు. నాకు అర్థం కాలేదు. దేవుని అడిగాను. ఆరోజు ఆదివారం చర్చికి వెళ్ళాను. అదే వాక్యం ద్వారా దేవుడు మరలా మాట్లాడాడు. దేవుడు తన పనికి పిలిచినప్పుడు విడిచి పెట్టవలసినవి కొన్ని ఉంటాయి అని అర్థం చేసుకొని ఆలోచనలో పడ్డాను. కుటుంబమును, తల్లితండ్రులను విడిచిపెట్టడం అనే పరిస్థితిని జీర్ణించుకోలేక పోయాను. ప్రభువు మరలా క్వయిట్ టైమ్‌లో మార్కు 10:29 "నా నిమిత్తము, సువార్త నిమిత్తం... విడిచినవాడు... నిత్యజీవము పొందునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను." అని మాట్లాడి నన్ను ధైర్య పరిచాడు. నేను అజ్ఞానినని మరలా అనుమానంతో ప్రభువు

(Continue... 9 page)




– కథానిక

# మన వారసత్వం


శ్రీనివాస్ తనకు సర్టిఫికెట్ ఒకటి కావల్సివచ్చి తిరుపతిలోని ఎస్వీ యూనివర్సిటీకి వెళ్ళాడు. ఎస్వీ యూనివర్సిటీ క్యాంపస్‌లో అడుగు పెట్టగానే మనసు ఆనందంతో పులకించింది. 1995–2000 మధ్యలో తన స్టడీస్, సాల్‌వేషన్ అన్నీ ఒక్కొక్కటి గుర్తుకు వచ్చాయి. ఇంటర్ మీడియట్ తర్వాత డిగ్రీ కోసం క్యాంపస్‌లో అడుగు పెట్టిన తనకు పీజీ పూర్తిచేసి పి.హెచ్.డి చేస్తున్న సురేశ్ అన్న (తన ఆత్మీయ తండ్రి) ఇసికి తీసికెళ్ళడం, తను మారుమనసు పొందిన తర్వాత తనను ఆత్మీయంగానూ, వ్యక్తిగతంగానూ బలపర్చడం, స్టడీస్‌లో ఎంకరేజ్ చేస్తూ **ICU** కమిటీ మెంబర్‌గా ఉంటూ దేవుడి పనిచేస్తూ, మంచి సాక్షిగా ఉండడానికి ఎంతో సమయాన్ని వెచ్చించాడు. తనేగాక గ్రాడ్యుయేట్ అన్నలు చూపిన ప్రేమ, ఆప్యాయత, బాధ్యత తనని ఇంతవాణ్ని చేశాయి. తమ సొంత తమ్ముడు లాగానే చూసేవారు. అయితే వాళ్ళంతా ఇపుడు ఉద్యోగాల నిమిత్తం వేరే ఊర్లలో స్థిరపడి పోయారు. అయితే సురేశ్ అన్నకు తిరుపతిలోనే ఉద్యోగం రావడం వలన ఇక్కడే సెటిల్ అయ్యాడు. ఇలా ఆలోచిస్తున్న శ్రీనివాస్‌కు సురేశ్ అన్నను కలవాలనే కోరిక బలంగా ఉండటంతో యూనివర్సిటీలో తన పని త్వరగా ముగించుకొని అన్నకు ఫోన్ చేసి మరీ వెళ్ళాడు. తను స్టూడెంట్‌గా ఉన్నప్పుడు నడచిన ఆ దారులన్నీ తనను ఆహ్వానించినట్లు అన్పించాయి. ఆ ప్రక్కనే ఉన్న పార్కులో అన్నతో కలిసి, ప్లాను చేసిన క్యాంపులు, బైబిల్ స్టడీలు ఎన్నో. తనతో పాటు స్టూడెంట్ కమిటీలో ఉన్న మిగతా వారిని కూడా గుర్తు చేసుకున్నాడు. ఆ రోజులు ఇంక రావేమో ? అని అనుకున్నాడు. ఇలా ఆలోచిస్తూ నడుస్తున్న శ్రీనివాస్‌కు సురేశ్ అన్న దారిలోనే ఎదురయ్యాడు. ఆప్యాయంగా నవ్వుతూ కౌగిలించుకున్నాడు. శ్రీనివాస్ భుజం చుట్టూ చేయి వేసి నడుస్తూ, అన్ని విషయాలు అడిగి తెలుసుకుంటున్నాడు. అన్నతో అలా నడుస్తూ ఉంటే తను దేవునితో అక్కడ వేసిన మొదటి అడుగులు గుర్తుకు వచ్చాయి. చెప్పలేని ఆనందం కల్గింది శ్రీనివాస్‌కు. అప్పటికే అన్న భార్య సుమక్క తనకిష్టమైన గుత్తివంకాయ కూరను, టమాట చారుతో భోజనం సిద్ధం చేసింది. అక్క కూడా ప్రేమగా, ఆప్యాయంగా పలకరించింది. వయసు ప్రభావం తప్ప వారిలో ఇంకే మార్పు లేదనిపించింది. తను ఒక బాధ్యతగల ఆఫీసర్ హోదాలో ఉన్నానన్న విషయం, తనకు భార్య పిల్లలు ఉన్నారన్న విషయం ఆ సమయంలో మర్చిపోయి ఒకప్పటి స్టూడెంట్‌గా ఉన్న అనుభూతి కల్గింది. సురేష్ అన్న ఇద్దరు పిల్లలు చాలా పెద్దవాళ్ళయ్యారు. ఒకరు జాబ్ చేస్తుంటే మరొకరు బిటెక్ చేస్తున్నారు. వాళ్ళు చిన్నగా ఉన్నప్పుడు అన్నా! అన్నా! అంటూ ప్రతి క్యాంపులో తన వెంటే తిరిగేవారు. అలా ఇరవై సం॥ క్రితం జరిగిన సంఘటనలన్నీ గుర్తు చేసుకుంటున్నాడు.

నీ వ్యక్తిగత జీవితం, పరిచర్య ఎలా వుంది? అని అన్న సూటిగా అడగడముతో జవాబు చెప్పలేకపోయాడు. కాసేపు మౌనంగా ఉండి, అన్నా! నేను స్టూడెంట్‌గా ఉన్న రోజులులాగా ఇప్పటి రోజులు లేవు. చాలా మారిపోయాయి. ఎవరికీ టైం సరిపోవడం లేదు. ప్రార్థించి నిర్ణయించాల్సిన పరిస్థితులు లేవు. సెలవు దొరికిందంటే ఏదో మొక్కుబడిగానో, హడావిడిగానో క్యాంపులు నిర్వహించడం.

(Continue... 16 page)

– జీవితగాథ

# జెఫన్యా – చీకటిలో వెలుగు




**జెఫన్యా పరిచయం :**

హెబ్రీ భాషలో జెఫన్యా అనే పేరుకు 'యెహోవా కాపాడతాడు' అని అర్థం. జెఫన్యా ఒక రాజకుటుంబం నుండి వచ్చాడు. జెఫన్యా 1:1 లో తన వంశవృక్షం లోని నాలుగు తరాల వారిని గూర్చి ప్రస్తావించాడు. యూదా రాజైన హిజ్కియా (క్రీ.పూ 716 – 687) మునిమనుమడు జెఫన్యా. ఇతనికి యెరూషలేములోని రాజమందిరపు అలవాట్లు, రాజకీయ వ్యవహారాలు అన్నీ సుపరిచితం. జెఫన్యా జీవించిన కాలంలోనే నహూము, యిర్మియా ప్రవక్తలు కూడా జీవించి ఉండవచ్చు.

**జెఫన్యా నివసించిన కాలం :**

రాజైన యోషీయా పరిపాలించిన కాలంలో క్రీ.పూ 640 – 609 సంవత్సరాలలో జెఫన్యా జీవించాడు. యూదాను పరిపాలించిన మంచి రాజులలో యోషీయా చివరివాడు. దేశాన్ని దేవుని వైపు త్రిప్పడానికి ఎన్నో బలమైన ప్రయత్నాలు చేసాడు. యోషీయా కాలంలోనే ధర్మ శాస్త్ర గ్రంథం కనుగొనబడింది. దానిని చదివిన యోషీయా అనేక సంస్కరణలకు పూనుకున్నాడు(2 రాజులు 22:1 – 23:25). అతడు చేసిన సంస్కరణలు జెఫన్యాను కూడా ప్రభావితం చేసివుండవచ్చు.

తన 8వ ఏట యోషీయా రాజై, 31 సంవత్సరాలు యూదా రాజ్యాన్ని పరిపాలించాడు. అతని తల్లి యెదీదా. అతడు యెహోవా దృష్టికి యథార్థముగా నడిచాడు. అతడు శిథిలమైన యెహోవా మందిరాన్ని బాగుచేయాలని తలంచాడు. ఆ సమయంలో ప్రధానయాజకుడైన హిల్కీయాకు ధర్మశాస్త్ర గ్రంథము దొరికింది. యోషీయా ఆ గ్రంథాన్ని చదివాడు. హుల్దా ప్రవక్త్రి సహాయంతో గ్రంథంలో చెప్పబడిన విషయాలను గ్రహించి ప్రజలకు వాటిని వివరించాడు. యెహోవా కట్టడలను హృదయపూర్వకంగా గైకొంటానని యెహోవా సన్నిధిలో వాగ్దానం చేసాడు. ఇతర దేవతలను నాశనము చేసి వాటిని పూజించడానికి ఉపయోగించిన ఉపకారణాలన్నిటినీ యెహోవా ఆలయములో నుండి తెచ్చి నాశనము చేసాడు. విగ్రహారాధనను సమూలంగా నిర్మూలించిన పిమ్మట ప్రజలందరూ పస్కా పండుగను ఆచరించాలని ఆజ్ఞాపించాడు. యోషీయా పూర్ణహృదయముతో, పూర్ణ ఆత్మతో పూర్ణ బలముతో ధర్మ శాస్త్రము చొప్పున ప్రవర్తించాడు. యోషీయా ఐగుప్తు రాజైన ఫరో నెకో చేతిలో మెగిద్దో దగ్గర చంపబడ్డాడు. యోషీయా మరణానికి ముందే జెఫన్యాకు దేవుని వాక్కు ప్రత్యక్షమయ్యింది. తాను యూదా మీదకు తేనున్న తీర్పును యెహోవా బయలుపరిచాడు.

**జెఫన్యా కాలం నాటి పాపాలు :**

**1. ఏకీకరణ వాదము (జెఫన్యా 1:5 – 9) :**

ఇశ్రాయేలీయులు వాగ్దానభూమిని చేరిన తరువాత అక్కడ ఉన్న అన్యులందరిని వెళ్ళగొట్టాలని వారి దేవతలను పూజించరాదని యెహోవా దేవుడు వారికి ఆజ్ఞాపించాడు. కాని వారు కనానీయుల దేవతలను పూజించడం మొదలుపెట్టారు. వారి దేవతలలో ముఖ్యమైన బయలు దేవతను (సంతానోత్పత్తి కొరకు) వారు పూజించసాగారు. ఆకాశ సమూహాలకు మొక్కడం అలవాటు చేసుకున్నారు. నిర్గమకాండం 20:3 లో "నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు" అని యెహోవా దేవుడు ఇచ్చిన ఆజ్ఞను విస్మరించారు. యెహోవా దేవునితోపాటు అనేక దేవుళ్ళను మరియు దేవతలను పూజించసాగారు.

2. నిర్లక్ష్యము (1:12) :

వారు దేవుని యెడల నిర్లక్ష్యాన్ని ప్రదర్శించారు. "యెహోవా మేలైనను కీడైనను చేయువాడు కాదు" అని వారు తమ మనస్సులో అనుకొన్నారు.

3. బలాత్కారము ! మోసము (1:8) :

యూదా అధికారులు, రాజకుమారులు ఇతర దేశాల వస్త్రధారణను అనుకరిస్తూ , ప్రజలపట్ల మోసముతో,

బలాత్కారముతో వారిని దోచుకోసాగారు.

4. ధనాశ (1:11,13) :

వారు ద్రవ్యమును సమకూర్చుకొనుటకును, ఇండ్లు, ఆస్తులు కూడబెట్టుటయందును, ద్రాక్షతోటలు నాటించుటయందును నిమగ్నమై వున్నారు. వారి కొరకు వెండి, బంగారములను సమకూర్చుకున్నారు.

**జెఫన్యా సందేశం :**

జెఫన్యా సందేశాన్ని రెండు ప్రధాన భాగాలుగా విభజించవచ్చు.

1. దేవుని తీర్పు
   - ఎ) యూదా మీదకు రానున్న తీర్పు (1:1-2:6)
   - బి) అందరి మీదకు రానున్న తీర్పు (2:4 -3:13)
2. దేవుని వాగ్దానము (3:14 - 20)

**దేవుని తీర్పు:**

యెహోవా వాక్కు జెఫన్యాకు ప్రత్యక్షమయ్యింది. యూదా ప్రజలకు తాను ఎటువంటి కఠినమైన తీర్పును ఇవ్వబోతున్నాడో యెహోవా దేవుడు వివరించాడు - ఏమియు వీడువకుండ సమస్తాన్ని ఊడ్చివేసెదను (1:2) అని సెలవిచ్చాడు. భూమి మీద ఎవరును లేకుండ మనుష్యజాతిని నిర్మూలము చేసెదను (1:3), బయలు దేవత యొక్క భక్తులను, ఆకాశ సమూహములకు మొక్కేవారిని (1:4), యెహోవా వద్ద విచారణ చేయనివారిని (1:5), అన్యదేశస్థుల వలె వస్త్రధారణ చేసుకునే వారిని (1:8), యజమాని ఇంటిని మోసముతోను, బలాత్కారముతోను నింపేవారిని (1:9) సమూలంగా నిర్మూలిస్తానని యూదా ప్రజలకు తన తీర్పును ప్రకటించాడు దేవుడైన యెహోవా. కేవలము యూదా ప్రజల మీదనే కాకుండా అందరి మీదకు రానున్న తీర్పు జెఫన్యాకు తెలియజేయబడింది. గాజా, ఆష్కెలోను, అష్దోదు, ఎక్రోను మొదలగు ఫిలిష్తీయుల ప్రముఖ పట్టణాలను, మోయాబీయులను, అమ్మోనీయులను, కూషీయులను, అష్షూరీయుల దేశాన్ని మరియు వారి ముఖ్య పట్టణమైన నీనెవె ను నాశనం చేస్తానని అక్కడి అధిపతులు, ప్రవక్తలు, యాజకులు అందరూ నిర్మూలించబడతారనీ యెహోవా సెలవిచ్చాడు.

**దేవుని వాగ్దానము :**

జెఫన్యా (3:14 -20) యెహోవా వాగ్దానం చేసిన ఉత్సవదినం గురించి వివరిస్తున్నాడు. ఇశ్రాయేలీయుల రాజైన యెహోవా వారి మధ్య ఉంటాడు (3:15), యెహోవా వారిని అన్నీ అపాయముల నుండి రక్షిస్తాడు (3:17), ఆయన వారి పట్ల సంతోషిస్తాడు, హర్షిస్తాడు, ప్రేమ కలిగి ఉంటాడు (3:18). యూదాలో మాత్రమే కాక సర్వలోకం లోనూ కుంటివారి పట్ల, చెదిరిపోయిన వారి పట్ల యెహోవా ఆసక్తి చూపుతాడు (3:19). దేవుని భవిష్యత్ పాలనకు ఇది ఒక సూచన. కుంటివారు, బహిష్కృతులు,పేదలు దేవుని రాజ్యంలో ఉంటారు.

**దేవుని ప్రజలకు జెఫన్యా పిలుపు :**

1. యెహోవా సన్నిధిని మౌనముగా నుండుడి (1:7) :

మౌనము ఒక్కోసారి మనము చేసిన తప్పును అంగీకరించడాన్ని సూచిస్తుంది. కాని దేవుని సన్నిధిలో మౌనముగా నుండుట ఆయన యందలి భక్తిని తెలియజేస్తుంది. దేవుడు తీర్పు తీర్చు దినము రావలసియున్నది నీతిమంతులు ఆ దినము కొరకు మౌనముగా ఎదురుచూడాలి.

2. యెహోవాను వెదకుడి (2:3) :

మనము దేవుని సన్నిధిలో ఆయనను కలుసుకొనబోవుచున్నాము. రోమా(3:9-20) లో కూడా జెఫన్యా వివరించిన తీర్పును చూస్తాము. యేసుక్రీస్తు ప్రభువు మన పాపము నిమిత్తమై మనకు బదులుగా ఆ తీర్పును పొందియున్నాడు. ఆయనను నమ్ముటవలన మాత్రమే మనము నీతిమంతులముగా తీర్చబడతాము.

3. యెహోవా దినము కొరకు కనిపెట్టి యుండుడి (3:8) :

ప్రభువు దినము సమీపముగా ఉన్నది. 2 పేతురు 3:12 లో కుడా ప్రభువు దినము కొరకు మనము కనిపెట్టవలసిన ఆవశ్యకతను తెలియజేస్తున్నది. పరిశుద్ధమైన ప్రవర్తనతోను, భక్తితోను, ఎంతో జాగ్రత్త కలిగి ఉండాలని హెచ్చరించబడుచున్నాము.


4. జయధ్వని చేయుడి....పూర్ణ హృదయముతో సంతోషించి గంతులు వేయుడి (3:14) :

జెఫన్యా తన ప్రవచనాన్ని ఆయన ప్రజలందరూ దేవుని ఆరాధించాలనే పిలుపుతో ముగిస్తున్నాడు. రాబోయే దినములలో కాదుగానీ ప్రస్తుతము ఉన్న స్థితిలోనే మనము దేవుని ఆరాధించేవారముగా ఉండాలి. ఎందుకనగా తీర్పుదినము తథ్యము. దేవుని ప్రజలకు ఆయన ఇచ్చే ఆశీర్వాదాలు తప్పకుండా అందుతాయి. దేవుని ప్రజలు విశ్వాసముతో, 'వాగ్దానము చేసిన దేవుడు నమ్మదగినవాడు' అని ఆయనను ఆరాధించాలి. ఎటువంటి క్లిష్ట పరిస్థితులలోనైనా నీతిమంతుల భవిష్యత్తు ఆయన యందు భద్రపరచబడి యున్నది.

**ముగింపు :**

జెఫన్యా ప్రవచనం క్రీ.పూ 586 లో బబులోను వారు యెరూషలేమును నాశనం చేయుటతో నెరవేరింది. అయితే 3:18 - 20 లోని నిరీక్షణ సందేశం వాస్తవమవడానికి, బందీలుగా వెళ్ళిన ప్రజలు తిరిగి వచ్చి దేవాలయాన్ని కట్టడానికి దాదాపు యాభై సంవత్సరాల పైనే పట్టింది.మనము జీవిస్తున్న ప్రస్తుత కాలాన్ని జెఫన్యా కాలానికి పోల్చి చూస్తే నాటి పాపాలే నేటి సమాజంలోనూ ఉన్నాయి. అనేక దేవుళ్ళను ఆరాధించడం, దేవుని యెడల నిర్లక్ష్యం, బలాత్కారము మరియు మోసము చేయడం, ధనాశ కలిగి ఉండడం మొదలగు వాటిలో ప్రజలు నిమగ్నమైయున్నారు. దేవుని తీర్పు, ఉగ్రత దినాన్ని ఎదుర్కోవాలనే ఆలోచన లేనివారుగా జీవిస్తున్నారు. చీకటిలో ఉన్న ప్రజలకు దేవుని వాక్యపు వెలుగును ప్రకటించిన జెఫన్యా వంటి దేవుని సందేశాన్ని నిర్భయంగా ప్రకటించే వ్యక్తుల కొరకు దేవుడు చూస్తున్నాడు. దేవుని ప్రజలు ఆయన నిత్య రాజ్యపు ఆశీర్వాదాలను పొందుకోవాలని కోరుకొంటున్నాడు.

**- సిస్టర్ రూత్ వినయ్, రంగారెడ్డి జిల్లా,**




- పి.బి.యస్

# పరిశుద్ధ గ్రంథము నందు

## - వ్యక్తిగత బైబిల్ పఠనము

(గత సంచిక తరువాయి భాగం)

"Every word in the Book is intended to do something in us, gives health and wholeness, vitality and holiness to our souls and body".... - Eugene Peterson

గత సంచికలలో ఒక బైబిల్ పాఠ్యభాగాన్ని ఏ విధంగా పరిశీలించి వివరణ ఇవ్వాలో తెలుసుకున్నాము. ఈసారి ఆ భాగాన్ని మన వ్యక్తిగత జీవితానికి ఏవిధంగా అన్వయించుకోవాలో చూద్దాం.

"దేవుని వాక్యం (బైబిల్‌లోని 66 పుస్తకాలు) దైవావేశము వలన కలిగినవని, లోపరహితమైనవని, మన విశ్వాసం (ఏది నమ్మాలి, ఏది నమ్మకూడదు) మన ప్రవర్తన (ఏది చెయ్యాలి, ఏది చెయ్యకూడదు) మీద సంపూర్ణ అధికారం కలిగియున్నవి" అనేది మన నమ్మే చారిత్రక సత్యం.

బైబిల్ స్టడీ యొక్క ఉద్దేశ్యము దైవజ్ఞానాన్ని సంపాదించుకోవడం కాదు గాని మన మనస్సులు నూతనంగా మారి, రూపాంతరం చెంది ప్రభువైన క్రీస్తు యేసు స్వారూప్యములోనికి ఎదగడం అన్నది అంతిమ లక్ష్యం.

అన్వయించుకోవడం అంటే దైవ సత్యానికి మనం ప్రతిస్పందించడమే. మొదటగా వాక్యభాగంలోని సన్నివేశం/సందర్భం మన వ్యక్తిగత పరిస్థితులతో ఏకీభవిస్తుంటే అక్కడ వారికి వాక్యం ఏమైయిందో మనకూ అదే అవుతుంది. రెండవదిగా వాక్య భాగంలోని సందర్భంతో మన స్థితిగతులు ఏకీభవించకపోతే ఆవాక్యభాగంలోని నిగూఢ సూత్రాన్ని (Principle) మన జీవితానికి అన్వయించుకోవాలి.

దేవుని వాక్యం నీవు ఎలా స్పందించాలని ఆశిస్తుందో, ఏమి చెయ్యాలని కోరుకుంటుందో గ్రహించడమే అన్వయింపులో ముఖ్యభాగం. దీనికొరకు సహాయపడే కొన్ని ప్రశ్నలు.

1. నేను ధ్యానిస్తున్న ఈ పాఠ్యభాగం "నాకు" ఏమి చెబుతుంది ?

## అన్వయింపు (Application)

2. నా విశ్వాసం, ప్రవర్తనలోని ఏ లోపాలను ఎత్తిచూపుతుంది ?

3. నా వైఖరి, నా ఉద్దేశ్యాలు (Atitude & Opinions) ఏ మార్పును కోరుకుంటున్నాయి ?

4. నేను విధేయత చూపటానికి ఆజ్ఞలేమైనా ఉన్నాయా ?

5. ఒప్పుకొని, విడచిపెట్టడానికి నాలో ఏదైనా పాపం ఉందా ?

6. నేనింకా అర్థం చేసుకోవడానికి ఏదైనా సత్యం ఉందా ?

7. నా వ్యక్తిగత జీవితంలో అనుసరించడానికి ఏదైనా మాదిరి ఉందా ?

8. చేపట్టేందుకు వాగ్దానం గాని, నెరవేర్చేందుకు షరతు గాని ఏమైనా ఉందా ?

9. స్తుతి చెల్లించడానికి కారణంగాని, నేర్చుకోవలసిన ప్రార్థనగాని, కంఠతపట్టడానికి వచనం ఏమైనా ఉందా?

10. ఈ వాక్యభాగం దేవుని గూర్చి, నన్ను గూర్చి, ఇతరుల గూర్చి ఏమి చెబుతుంది ?

మార్కు సువార్త 4:35-41 పాఠ్యభాగ అన్వయింపు.

- నా దేవుడు సర్వసృష్టికి అధిపతి, సర్వాధికారి నేను దేనికి భయపడనవసరం లేదు.

- జీవితప్రయాణంలో యేసు నాతోఉన్నా సమస్యలు పెద్ద తుఫానులా నాచిన్న దోనెను కొడుతూనే ఉంటాయి.

- చాలా సందర్భాలలో ప్రభువు నాతో ఉన్నా, ఆయన నన్ను ఏమీ పట్టించుకోనట్లే నాకు కనపడింది.

- అనేకసార్లు నాలోని భయం ప్రభువు మీదున్న నా విశ్వాసాన్ని ఓడించింది.

- నా సమస్యలలో ప్రభువు ఏదైనా "చేసి" తీరాలని ఆశిస్తున్నాను. కాని ప్రభువు, నేను ఆయన మీద సంపూర్ణ విశ్వాసం ఉంచాలని కోరుకుంటున్నారు.

- ఈ లోకంలో జీవించడానికి నాకు కావలసినది "ఆయన నాతో ఉండటమే (His very presence is enough for me to survive)

**- సహోదరి మాధవి సుధీర్ కుమార్,**
యు.ఇ.యస్.ఐ. స్టాఫ్, హైదరాబాద్.

# నాప్రాణమా..!

ఏమయ్యావు..! కనుమరుగయ్యావు..!

ఏడదాగావు..! కనిపించకున్నావు..!

ఏకోణంలో ఉన్నావు..! కానరాకున్నావు..!

నీ గలం ఏమాయె..!? నీ కలం ఏమాయె..!?

నీ గానం ఏమాయె..!? నీ జ్ఞానం ఏమాయె..!?

నీ స్వరం ఏమాయె..!? నీ స్వతంత్రం ఏమాయె..!?

నీ కలం ఏమాయె..!? నీ కవిత్వం ఏమాయె..!?

నీ గురి ఏమాయె..!? నీ గమ్యం ఏమాయె..!?

నీ కల ఏమాయె..!? నీ కావ్యం ఏమాయె..!?

నీ గానం ఏమాయె..!? నీ గేయం ఏమాయె..!?

ఊపిరితోనే ఉన్నావా..!? ఉరిపెట్టుకున్నావా..!?

కనుమరుగయ్యావా..!? కాటికేపోయావా..!?

ప్రపంచం కాటికి వెళుతుంటే..! నువ్వు కళ్ళు మూసుకున్నావా..!?

ప్రపంచం ఉరితీసుకుంటుంటే..! నువ్వు ఊపిరిలేని వాడివై ఉంటున్నావా..!?

నా ప్రాణమా..! ప్రాణం పోసుకో, ఊపిరి పీల్చుకో..!

నువ్వు తిరిగి ఉద్భవించు..! ప్రపంచానికి ప్రాణం పోయి..!

– సహో. లక్ష్మణ్ (ఖమ్మం)

- Special



# Legacy of our Forefathers

The word 'Legacy' denote the thing passed to somebody by predecessors or from earlier events etc. Our forefathers are strong pillars of the UESI ministry. They are the guardians of our core values.

## love for the students

The legacy they left behind is their abounding love for the students. They opened their homes to them. They created an atmosphere where students felt at home, opened up their issues and got them settled. The love they exhibited made students approach them fearlessly and receive correction. Open homes built many students' lives.

## Simple life style

They are the models to the new generations. Their simple life style attracted many poor students to God. Their uncompromised lifestyle itself was a message. They spared their time to talk even to the youngest of the group. No student had gone back without being influenced. Their patient listening, answering the simplest of queries left an indelible impression on the students. They never exhibited despising attitudes. They corrected boldly with love. Unfailing results are seen in the ministry. The fruits remained. Many leaders were born out of their faithful ministry. Ministry sustained. They lived a transparent life. There are no secrets. They denied luxurious living. They moved to difficult places in obedience to God's will.

## Prayer Life

They taught prayer dependence on God not only in solving big problems but also for the daily needs and to face day to day life challenges. Supplications for the local, regional, state, national and global needs were incessant. Waiting upon God to know God's will and to receive strength to do God's will was a regular feature.

## Studying and meditating the word of God

They left the legacy of studying and meditating the word in quiet time, in PBS and applying the word to the life situations. They were getting strength from the word in difficult circumstances. They got God's direction and guidance from the word of God.

## Sacrificial giving

Many students' lives were built by the contributions of their time, energy and money. Their financial assistance to the ministry resulted in sustaining the ministry. Their contribution helped many students to continue in their education. Their sacrificial giving comforted many.

## Perseverance in the ministry

Despite many odds and limitations they persevered in the ministry .It is not an on and off involvement. They were single minded and focused. Their vision for the students' ministry was undivided however insignificant it may appear. They were not diverted to other glittering ministries.

We have a rich and godly heritage of the ministry. Let us imbibe the invaluable legacy of our fore fathers.

**- Bro. T. Ramesh babu**

Kodad.






# ప్రేమ... విశ్వాసము... నిరీక్షణ.... మన పితరులు

ఊజు దేశమునందు యోబు అను ఒక మనుష్యుడుండెను. అతడు యథార్థవర్తనుడును, న్యాయవంతుడునై దేవునియందు భయభక్తులు కలిగి చెడుతనము విసర్జించినవాడు. – యోబు 1:1

ఏడుగురు కుమారులును ముగ్గురు కుమార్తెలు కలిగిన అతడు నిత్యము అరుణోదయమున లేచి తన కుమారులు కుమార్తెలందరి నిమిత్తమై దహనబలి నర్పించుచు వచ్చెను. అయితే ఒక్కరోజులో తనకున్న సమస్తాన్ని కోల్పోయిన యోబు నేలమీద సాష్టాంగపడి నమస్కారము చేసి అన్న మాటలు... "యెహోవా ఇచ్చెను యెహోవా తీసికొని పోయెను, యెహోవా నామమునకు స్తుతి కలుగునుగాక..."

అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో యోబు దేవునిని స్తుతించగలగడానికి గల కారణాలు ఏమిటి?

**1. దేవునిపట్ల తనకున్న అపారమైన ప్రేమ :**

యోబు పరిస్థితులనుబట్టి దేవుని పట్ల ఉన్న ప్రేమను పోగొట్టుకోలేదు. ఈ సంగతులలో ఏ విషయమందును యోబు ఏ పాపమును చేయలేదు, దేవుడు అన్యాయము చేసెనని చెప్పలేదు (యోబు 1:22). పరిస్థితులు ఎలా ఉన్నా సరే, యోబు దేవుని ప్రేమించడం నేర్చుకున్నాడు. తన జీవితంలో కలిగిన కష్టనష్టాల మధ్యలో దేవునికొక అపారమైన ప్రణాళిక, ఉద్దేశ్యం ఉన్నాయని గుర్తించాడు. కళ్ళనిండా నీళ్ళు కారుతున్నా, కుప్పకూలిపోయే పరిస్థితుల మధ్యలో దేవునిని స్తుతించడం దేవునిపట్ల తనకున్న అపారమైన ప్రేమకాక మరేమిటి?

యు.ఇ.ఎస్.ఐ తొలిదినాలలో మన పితరులైన టి. ఎన్. స్టెర్రెట్ గారు ఎంతో మందికి సుపరిచితులు. వారు దేవుని అమితంగా ప్రేమించేవారు. కోటగిరి స్టడీసెంటర్ లో నార్టన్ స్టెర్రెట్ మరియు ఎలోయిస్ దంపతులు ప్రతి విద్యార్థిపై స్వంత తల్లిదండ్రుల వలె 'ప్రేమను ఆప్యాయతను' చూపించేవారు. ఒకసారి ఒక విద్యార్థి ఎండినబావిలో నీళ్ళు వెదికే ప్రయత్నం చేస్తూ ప్రమాదవశాత్తు కాలుజారి పడిపోయాడు. బయట నుండి పిలిచిన వారికి లోపలి నుండి ఎలాంటి ప్రతిస్పందన రాలేదు. అప్పుడు మరొక విద్యార్థి తనకున్న పూర్వపు అనుభవాన్ని బట్టి బావిలోనికి దిగడానికి సిద్ధమయ్యాడు. కానీ, స్టెర్రెట్ గారు ఆ విద్యార్థిని ఎండిన బావిలోనికి దిగడానికి అనుమతించలేదు. దానికి బదులుగా తన ప్రాణాన్ని ఫణంగా పెట్టి ఆ విద్యార్థిని కాపాడటానికి శ్రమ తీసుకుని ఆయనే నడుంచుట్టూ తాడు కట్టుకుని బావి లోనికి దిగారు. దేవుని పరిపూర్ణమైన కృపను బట్టి ఆ విద్యార్థి కొద్దిపాటి గాయాలతో క్షేమంగా బతికి బయటపడ్డాడు. స్టెర్రెట్ గారు ధైర్యంతో ఆ పని చేయడానికి పూనుకున్నప్పుడు ఆయన వయస్సు దాదాపుగా 60 సంవత్సరాలు. వ్యక్తిగతంగా, కుటుంబాలుగా మన పరిచర్యలోని విద్యార్థుల పట్ల మన పితరుల వలె ప్రేమను ఆప్యాయతను పంచుదాము.

**2. దేవుని యందలి అచంచలమైన విశ్వాసం :**

యోబు భార్య, స్నేహితులు మాట్లాడిన మాటలకు యోబు చెప్పిన సమాధానాన్ని గమనిస్తే, తనను ఏమైనా అన్నా ఓర్చుకున్నాడు కానీ తన దేవుని ఏమైనా అంటే ఒప్పుకోలేదు. దేవుడు తనను మరలా దర్శించేంత వరకు దేవునియందలి అచంచలమైన విశ్వాసాన్ని కోల్పోలేదు. వారికి దేవుని సార్వభౌమాధికారాన్ని (యోబు 9:1–35, 12:7–25, 19:25–27, 23:10, 26:1–14) వివరించి చెప్పాడు. దేవుని పరీక్షకు, సాతాను శోధనకు మధ్య వ్యత్యాసాన్ని గుర్తించగలిగాడు.

ప్రొ. హెచ్. ఈనాక్ గారి జీవితంలో విశ్వాసాన్ని బట్టి దేవునిపై ఆధారపడిన అనేక సందర్భాలను చూడవచ్చు. దేవుని వాక్యానికి లోబడి జీవించడంలోనే ఈనాక్ గారు తన జీతంలో ఎక్కువ భాగం ఖర్చుచేసేవారు. కొంతడబ్బు పూర్తికాల సేవకులకు, కొంత బిక్షగాళ్ళకు, కొంత విధవరాళ్ళకు, కొంత మిగతావారికి ఇచ్చేవారు. 'లేదు' అని చెప్పడం ఆయనకు కష్టంగా ఉండేది. కనుక, అడిగితే ధనవంతులకు కూడా అప్పు ఇచ్చేవారు. తనకున్న ఈ స్వభావం వలన ఒక్కోసారి భోజనానికి కూడా డబ్బుల్లేని పరిస్థితి ఏర్పడింది. డబ్బులేకపోయినా అన్నిటినీ మించిన దేవుని ఆనందం ఆయన గుండెలనిండా ఉంది.

ఓసారి ఈనాక్ గారి దగ్గర చివరి పైసా మాత్రమే మిగిలి ఉంది. ఆ రోజు అతిథులు కొంతమంది వస్తామని చెప్పడంతో ఏమాత్రం కంగారు పడక విశ్వాసంతో డబ్బు

కోసం ప్రార్థన చేస్తూ ఉన్నారు. విశ్వాసి అయిన పనిమనిషి కూడా వంటగదిలో కూర్చుని ప్రార్థన చేస్తున్నాడు. 'ఇంకా ప్రార్థన చేస్తూ ఉండగానే వంటగది తలుపు దగ్గరి బయట పెద్ద శబ్దం అయ్యేసరికి పనిమనిషి బయటకు వెళ్ళి చూశాడు. ఒక గద్ద పెద్ద చేపను క్రింద పడేసి వెళ్ళింది. అది వారి కోసమే అన్నట్లు ఆ పెద్ద భవనాల సందులో సరిగ్గా వారి యింటి ముందే పడింది. అనుదిన అవసరాల కోసం విశ్వాసంతో దేవుని మీద ఆధారపడటం బాగా నేర్చుకున్న ఈనాక్ గారి జీవితంలో దేవుడు ఆ అవసరాన్ని ఆ రోజు అలా ఏర్చాడు. ఆ విధంగా ఈనాక్ గారు కొండమీది ప్రసంగాన్ని ఆచరణలో పెట్టడానికి ప్రయత్నిస్తూనే ఉండేవాడు. ఆ ప్రసంగంలోని వివిధ సూత్రాలను ఆయన జీవితానికి అన్వయించుకునేవారు. అలాంటి జీవితం జీవించినపుడే మాటలు, చేతల ద్వారా దేవుడు 'ఇతరులతో మాట్లాడతారని ఆయనకు ధృడవిశ్వాసం. అలాంటి జీవితాలను భూమ్మీద ఉన్నప్పుడే జీవించాలని ఈనాక్ గారి అభిప్రాయం. తన దగ్గర ఎక్కువ డబ్బు లేదనీ, 'విశ్వాసంతో' జీవిస్తున్నారనీ అందరికీ తెలియడం ఇష్టం ఉండేది కాదు. అందుకే తన అవసరాలకోసం దేవునిమీద తప్ప ఏ మనుష్యుని మీద ఆధారపడకూడదనేది ఆయన నమ్మిన దైవిక ప్రమాణం.

మన విశ్వాసం మన దగ్గర ఉన్న డబ్బును బట్టి కాక మనం కూడా మన పితరుల వలె మన ప్రతి అవసరం కోసం దేవుని మీద ఆధారపడటం నేర్చుకుందాము. ఇదే విషయాన్ని మనం అలవరచుకుంటూ మన విద్యార్థులకు కూడా నేర్పుదాము.

### 3. దేవుని యందలి ఆశీర్వాదకరమైన నిరీక్షణ :

యోబు తనకున్న పరిస్థితులకంటే తన దేవునినే ఎక్కువగా చూశాడు. విపరీతమైన నొప్పి కలిగించే పరిస్థితుల్లో తన నిరీక్షణను కోల్పోలేదు. ఇదిగో ఆయన నన్ను చంపినను, నేను ఆయన కొరకు కనిపెట్టుచున్నాను.ఆయన సన్నిధిని నా ప్రవర్తన న్యాయమని రుజువుపరతును (యోబు 13:15). ఎందుకనగా శ్రమ ఓర్పును, ఓర్పు పరీక్షను, పరీక్ష నిరీక్షణను కలుగజేయునని యెరిగి శ్రమలయందు అతిశయపడెను. కాబట్టే ఈ నిరీక్షణ యోబును సిగ్గుపరచలేదు.

1966 మే నెలలో కోటగిరి స్టడీసెంటర్లో జోసఫ్ అభిషేకరావు గారు మారుమనస్సు పొందిన తరువాతే ఆయన ప్రార్థనా జీవితంలో ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా నిరుద్యోగిగా ఉంటూ కూడా ఆంధ్రప్రదేశ్ కోసం ప్రార్థనా పత్రికలు, అందులోని సమాచారం, ఆయా ఇ.యు లకు సంబంధించిన సమగ్ర నివేదికలు, గణాంక వివరాలు ఎంతో వ్యయప్రయాసలకోర్చి పొందుపరిచేవారు. తన సొంత ఖర్చుతో అదంతా చేసేవారు. ఆయనకున్న ఆ భారం ఇతరులకు కూడా అంటుకుంది. 'ఆంధ్రాను నాకివ్వు లేదా చస్తాను' అనే నానుడితో ప్రార్థన చేసేవారు. దేవునిలో ఆంధ్రప్రదేశ్ పట్ల తనకున్న నిరీక్షణను బట్టి దేశంలోని నలుమూలల్లో ఉన్న ప్రార్థనాపరులకు ప్రార్థనా లేఖలు పంపేవారు. జోసఫ్ శ్రద్ధతో, నిబద్ధతతో సేకరించిన ఆ సమగ్ర సమాచారం, అవసరతలు, అభ్యర్థనలు లేఖ అందుకున్న ప్రతి ఒక్కరి హృదయంలో ఆంధ్రప్రదేశ్ పట్ల భారాన్ని నింపాయి. ఆ విధమైన భారం కలిగి ఉండుట చేత ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి ఇ.యు గుంటూరులో ఏర్పడింది. తద్వారా ఇతర ప్రాంతాలకు విస్తరించి, ప్రస్తుతం దేదీప్యమానంగా వెలుగుతూ వృద్ధి చెందడానికి కారణం జోసఫ్ అభిషేకరావు గారికి ఆంధ్రప్రదేశ్ పట్ల ఉన్న 'ఆశీర్వాదకరమైన నిరీక్షణ' అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

మనం కూడా దేవుడు మనకిచ్చిన పరిచర్యలో భారం కలిగి ప్రార్థన చేద్దాము. మన ఇంట్లో ఏదైనా గొప్పకార్యం తలపెట్టవలసి వచ్చినప్పుడు ఎలా ప్రార్థన చేస్తామో అలాగే పరిచర్య విషయంలో కూడా బాధ్యతాయుతంగా, నిరీక్షణాస్పదముగా ప్రార్థన చేస్తూ భవిష్యత్తులో దేవుని గొప్ప కార్యాలకొరకు ఎదురు చూద్దాము.

మనమైతే మనకున్న అనారోగ్య పరిస్థితుల్లో, భయాందోళనల్లో, మానసిక కృంగుదలలో, నిరుద్యోగ సమస్యల్లో, లేమిలో, ఒంటరితనంలో, బాధల్లో, నిట్టూర్పుల్లో, నిరుత్సాహ పరిస్థితుల్లో (అనుకున్నవి జరగనప్పుడు, అనుకోనివి జరుగుతున్నప్పుడు) ఎలా స్పందిస్తున్నాం? సత్యవాక్యం తెలిసి, దేవుని కృపను, ప్రేమను, వాత్సల్యతను ప్రతిరోజూ అనుభవిస్తూ యోబు కంటే ఎక్కువగా మన పరిస్థితుల్లో మన రక్షకుణ్ణి స్తుతించలేమా? యోబు లాంటి సర్వం కోల్పోయే పరిస్థితులు మనకు రాకపోవచ్చు. **కానీ దేవుని చిత్తంలో అనుమతించబడే ప్రతి పరిస్థితి వెనుక ఆయన హస్తం మనకు మరి ఎక్కువగా తోడుగా ఉన్న విషయాన్ని తిరిగి తిరిగి జ్ఞాపకం చేసుకుంటూ, కన్నీళ్ళతో నిండిన కళ్ళతోనే ఒక చేతితో కన్నీళ్ళను తుడుచుకుంటూ, ఒక చేతితో దేవుని హస్తాన్ని పట్టుకుని ముందుకు సాగుదాం. ఎందుకంటే ఎప్పటికీ నిలిచియుండేది ఈ ప్రేమ, విశ్వాసము మరియు నిరీక్షణ మాత్రమే.**

**- త్రివేణి శ్రీను,**
రామాంతపూర్ జోన్, హైదరాబాద్.



## Report on GMD State Conference held on 25th & 26th May, 2019, UESI-TS

UESI-TS Girls Ministry Department conducted 2 days State Conference at Word & Deed School from May 25th & 26th. God has provided all the needs and nearly 130 delegates attended the conference. Keynote address was given by Sis. Valli Padma, kodad. Expositions by Sis. Sandhya Victor, Kurnool and Devotions by Sis. Ratna Grace, Vizag which encouraged the delegates with the theme 'Meet for the Master's use'. Other topics dealt are 'Unfailing Beauty' by Sis. Mercy Sujatha, Hyderabad, 'Exploring our gifts' by Sis. Olivia, Khazipet, 'Managing ourselves' by Sis. Hepsiba, Nizamabad, 'Breaking grounds' by Sis. Aruna, Kamareddy. Worship was taken by Sis. Usha, Nalgonda. All the delegates experienced God's presence and his guidance throughout all sessions. Praise God as the conference was ended with surplus. Special thanks to all the committee members who toiled for the success of this conference.




## "దేవునికే మహిమ"

మన తెలంగాణ DFD వారు UESI - TS స్టడీ సెంటర్ నందు నిర్వహించిన స్టడీ సెంటర్ మోడ్యూల్స్ మరియు CMTC దేవుని మహిమార్థమై జరిగినందుకు దేవుని స్తుతించండి.

How to take Practical Talks అనే అంశాన్ని మే 23, 24 వ తేదీలలో మన DFD సెక్రటరీ సహో. M.బాబి భోదించగా 16 మంది ప్రాక్టికల్ టాక్స్ సృజనాత్మకంగా భోదించేందుకు తర్ఫీదు పొందారు.

How to prepare and present the Gospel messages అనే అంశాన్ని మే 25, 26 వ తేదీలలో సహో. M. కోదండరాం గారు చక్కగా వివరించగా 24 మంది డెలిగేట్స్ తర్ఫీదు పొంది శక్తివంతమైన సువార్తను ప్రకటకంచడానికి సంసిద్ధులైనారు.

How to take devotions అనే అంశాన్ని మే 27, 28 వ తేదీలలో మన స్టేట్ సెక్రెటరీ సహో. సుధీర్ కుమార్ గడ్డం గారు ఎంతో వివరణాత్మకంగా భోదించగా 23 మంది డెలిగేట్స్ దేవుని వాక్యాన్ని ప్రభావవంతంగా భోదించడానికి తర్ఫీదు పొందారు.

CMTC మే 20 నుండి మే 30 వరకు ఎంతో ఆశీర్వాదంగా జరిగింది. మొత్తం 28 మంది (Boys - 21, Girls - 7) డెలిగేట్స్‌గా హజరుకాగా 3 సింగిల్ స్టాఫ్, 3 స్టాఫ్ ఫామిలీస్ మరియు కొందరు సీనియర్ స్టూడెంట్స్‌తో క్యాంపు ఎంతో అర్థవంతంగా జరిగింది. ఈ క్యాంపును సహో. స్టాఫ్ శ్రీనివాస్ ఫ్యామిలీ డైరెక్ట్ చేయగా, దేవుడు క్యాంపు స్పీకర్స్ అందరిని ఎంతో ప్రభావంతంగా వాడుకున్నారు. Devotionsను సహో. బి.ఎం. జోసెఫ్ (త్రిపురాంతకం) మరియు సహో. జి. సుధీర్ కుమార్ (స్టేట్ సెక్రెటరీ) గార్లు తీసుకోగా. Doctrinesను సహో. డి. అనిల్ కుమార్ (వైజాగ్) మరియు సహో. జాన్ సుకుమార్ (నిజామాబాద్) గార్లు భోదించారు. PBSను సహో. కోదండ రామ్ (హైదరాబాద్), GBSను సహో. రవి కుమార్ (స్టాఫ్ ) గార్లు అర్థవంతంగా భోదించడమే కాక చక్కగా డెలిగేట్స్ అందరిచే ప్రాక్టీస్ చేయించారు. Mind and Media, Personal Evangelism, Event Management, Identifying Spiritual gifts, Cults మరియు Hand Book sessionsలో delegates అందరూ వారు ఎదుర్కొనే సమస్యలకు చక్కటి గైడెన్స్‌తో పాటు పరిచర్యను ప్రభావవంతంగా చేయడానికి ఎన్నో మెళుకువలు నేర్చుకున్నారు.

Quiet Day, How to conduct Games (ఆయా క్యాంపులలో ఆడించే 35 games నేర్పించడం జరిగింది), Tips for book reading, exciting Games, Fasting Prayer, two / two by modules delegates, talent night, candle lighting dinner, CMTC KIT, CMTC certificate ఇలా CMTC 2019 ఎన్నో కొత్త విషయాలు నేర్పించడమే కాక ఎన్నో మధురానుభూతులను మిగిల్చింది.


Quiet day రోజున CMTC కిట్ లోని కొన్ని పుస్తకాలను మొదటి పేజీ నుంచి చివరి పేజీ వరకు చదివిన అనుభూతి మరువలేనిదని స్టూడెంట్స్ సంతోషాన్ని వెలిబుచ్చారు.

Speakers, staff and All organizers delegates యొక్క పాదాలను కడుగుతూ చూపిన మాదిరి అందరి హృదయాలను కదిలించి వేసింది. దేవుని కృపను బట్టి అన్ని ప్రోగ్రామ్స్ Surplusతో ముగిసినవి. ఈ ప్రోగ్రామ్స్ కోఆర్డినేషన్‌లో సహకరించిన నరేష్‌కు, డైరెక్ట్ చేసిన శ్రీనివాస్ ఫ్యామిలీకి, DFD సభ్యులందరికీ, మన స్టాఫ్‌కు, Executive Committeeకి ప్రత్యేకమైన వందనాలు. రాబోయే రోజులలో Modules మరియు CMTCలో తర్ఫీదు పొందినవారంత తమ జీవితాలను, మన తెలంగాణాన పరిచర్యను దేవుని విలువలతో ప్రభావితం చేయులాగున ప్రార్థించండి.

**– సహో. యం. బాబి,**
UESI-TS, DFD, సెక్రటరీ.

PUZZLE

# యెహోషువ (13-14 అధ్యాయాలు)




**అడ్డం :**

2. ఒత్నీయేలు భార్య పేరేమిటి ?
3. 'హెబ్రోను'కు మరొక పేరేమిటి ?
6. యాకోబు నూరు వరహాలకు కొన్న పొలం ఎవరిది ?
7. తల్మయి సహోదరుని పేరేమిటి ?
10. షెషయి ఎవరు ?
11. కాలేబు ఎవరు ?

**నిలువు :**

1. 'దెబీరు'కు మరొక పేరేమిటి ?
2. అనాకీయుల వంశకర్త ఎవరు ?
4. ఫీనెమాను తాతగారి పేరేమిటి ?
5. సెలోపెహాదు కుమార్తె పేరేమిటి ?
8. ఇశ్రాయేలీయుల మధ్య నివసించినవారు ఎవరు ?
9. ఇనుప రథములు కలిగియున్న వారు ఎవరు ?

– సహోదరి త్రివేణి శ్రీను, రామాంతపూర్ జోన్, హైదరాబాద్

---

# మే' 19 పజిల్ – జవాబులు

**నిలువు :**

1. యొర్దాను
2. మక్కెదా
3. ఆదాము
5. నిబంధన మందసము
7. సూర్యుడు చంద్రుడు
9. కర్మీ
10. ఆదోనీ సెదెకు

**అడ్డం :**

3. ఆకాను
4. ఎర్రని దారము
6. బాధలోయ
8. సర్వలోకనాథుడు
10. అరాబా సముద్రము
11. నీసాను
12. పదమూడు

**విజేతలు :**

1. టి. బెంజమిన్ ఫ్రాంక్లిన్, నాచారం జోన్
2. యం. ప్రియా శశికిరణ్, యల్.బి. నగర్

# TREASURER'S REPORT

## కోశాధికారి కలం నుండి.....

**యథార్థవంతుల ప్రార్థన ఆయనకు ఆనందకరము - సామెతలు 15 : 8**

ప్రియమైన యుఇయస్ఐ - టియస్ సభ్యులందరికి ప్రభువు నామమున శుభములు తెలియజేయుచున్నాను.

యుఇయస్ఐ - టియస్ యాన్యువల్ గ్రాడ్యుయేట్ మినిస్ట్రీ రివ్యూ (AGMR) మరియు కౌన్సిల్ దేవునికి మహిమకరముగా జరిగినందులకు ఆయనకు స్తుతులు చెల్లిద్దాము. 2019-'20 ఆర్థిక సంవత్సరమునకు మన రాష్ట్ర బడ్జెట్ 7,70,000గా ఆమోదించబడినది. యుఇయస్ఐ జాతీయ నిబంధనలననుసరించి మూడు సంవత్సరములకు ఒక పర్యాయము మన స్టాఫ్‌కు జీతము పెంచవలసి ఉంటుంది. ఈ విద్యాసంవత్సరములో దేవుని చిత్తముననుసరించి మరొక స్టాఫ్ కో ఆర్డినేటర్‌ను కూడా తీసుకోవలసిన అవసరం ఉంది. ఈ అదనపు ఆర్థిక అవసరాలన్నీ దృష్టిలో ఉంచుకుని గత ఆర్థిక సంవత్సరముతో పోల్చినట్లయితే మన బడ్జెట్ 10% అదనంగా పెంచవలసివచ్చింది.

గత ఆర్థిక సంవత్సరంలో పెరిగిన బడ్జెట్‌కు అనుగుణంగా మన ఇయు, ఇజిఎఫ్ వారి వారి కాంట్రిబ్యూషన్స్ పెంపును కోరినపుడు 30% ఇయు, ఇజిఎఫ్‌లు మాత్రమే స్పందించినట్లు గమనించగలము. కాని ఈ ఆర్థిక సంవత్సరంలో ఇది పునరావృతం కాకుండా ప్రతి ఇయు, ఇజిఎఫ్ ప్రార్థనాపూర్వకముగా, దాతృత్వము కలిగి దేవుని పరిచర్య ఆయనకు మహిమకరముగా కొనసాగుటకు మన అవసరాలకు దేవునిపై ఆధారపడి, ఆయన పనికి మనం ఇచ్చి పూర్వీకుల వారసత్వాన్ని పుణికి పుచ్చుకుందాం. ప్రభువు మనకు అప్పగించిన ఈ గొప్ప పరిచర్యను ముందుకు తీసుకువెళ్ళవలసిన బాధ్యత మన అందరి మీద ఉన్నది. కావున ప్రతి ఒక్కరు పరిచర్య గురించి, నూతన బడ్జెట్ గురించి భారముతో ప్రార్థించవలసినదిగా కోరుచున్నాను.

**స్తుతించండి :**

- నూతన బడ్జెట్‌ను టియస్ కౌన్సిల్ నందు ఆమోదించినందులకు
- మన స్టాఫ్‌కు సకాలములో జీతము ఇవ్వగలిగినందులకు
- రెండవ స్లాబ్ నిర్మాణము పూర్తి కాగలిగినందులకు

**ప్రార్థించండి :**

- పెరిగిన బడ్జెట్‌కు అనుగుణంగా అన్నీ ఇయు, ఇజిఎఫ్‌లు స్పందించునట్లు.
- ఆగస్టు 2019లో జరుగనున్న ట్రెజరర్స్ కాన్ఫరెన్స్ దేవునికి మహిమకరంగా జరుగునట్లు.
- స్టడీ సెంటర్ నిర్మాణ పనులకు కావలసిన ఆర్థికావసరాల కొరకు.

ప్రశ్న 8 :- నూతన బడ్జెట్‌కు అనుగుణముగా ప్రతి ఇయు, ఇజిఎఫ్ కాంట్రిబ్యూషన్స్ ఎంత శాతము పెంచవలసిన అవసరం ఉంటుంది ?

జవాబు :- కనీసము 10 శాతము కంటే ఎక్కువ పెంచవలసి ఉంటుంది.

ఇట్లు,
క్రీస్తులోమీ సహోదరుడు,
డి. అనీల్ కుమార్

| UESI - TS MONTHLY REQUIREMENT - Rs. 7.7 Lacs. | | | |
|---|---|---|---|
| May-19 | | | |
| RECEIPTS | Rs. | PAYMENTS | Rs. |
| General Contribution | 5,32,338 | Field Staff Salaries | 4,45,265 |
| Staff Support | 58,500 | Office Staff Salaries | 43,202 |
| TS Council 2019 | 23,110 | Auditors Fee | 8,850 |
| | | Camps & Conferences | 20,000 |
| Excess of Expenditure over Income | 96,307 | Committee Meetings | 1,895 |
| | | TS Council 2019 | 69,949 |
| | | Office Rent | 12,800 |
| | | Printing & Stationery | 5,939 |
| | | Printing Machine Repairs | 13,620 |
| | | Office Maintenance | 12,701 |
| | | UESI | 25,000 |
| | | Bihar | 16,000 |
| | | NEGF | 3,000 |
| | | Staff Training | 10,000 |
| | | Previous Month Deficit | 22,034 |
| Total | 7,10,255 | Total | 7,10,255 |

# ఫాదర్స్ డే - పితృ దినోత్సవం

- సహోదరి డా. మెర్సీ సుజాతా మోషేబాబు

నవమాసాలు కడుపున మోసింది అమ్మ
భుజాలనెత్తికొని బాధ్యతగా పెంచాడు నాన్న
నిద్రపుచ్చడానికి పాటలు పాడింది అమ్మ
నిద్రలేపి మరీ, చదువులు చదివించాడు నాన్న
గెలిచినప్పుడు పదిమందికి చెప్పింది అమ్మ
ఓడినప్పుడు వీపుపై తట్టాడు నాన్న
అమ్మ, నాన్నల పట్ల మన వైఖరి ఎలా ఉండాలి?
నీ తల్లిని నీ తండ్రిని సన్మానించమన్నాడు ప్రభువు
నీకనుగ్రహించు దేశములో దీర్ఘాయుష్మంతుడవవుతావన్నాడు
నీ తండ్రి ఉపదేశము, నీ తల్లి బోధ ఆలకించమన్నాడు
అవి తలకు సొగసైన మాలికగా, కంఠమునకు హారములవుతాయన్నాడు
నీ తల్లిదండ్రులను సంతోషపెట్టమని బోధిస్తున్నాడు
"తండ్రి శిక్షించిన కుమారుడు జ్ఞానము గలవాడు
జ్ఞానముగల కుమారుడు తండ్రిని సంతోషపరచును
నీతిమంతుని తండ్రికి అధిక సంతోషము కలుగును
జ్ఞానమును ప్రేమించువాడు తన తండ్రిని సంతోషపరచును
తండ్రులే కుమారులకు అలంకారము"
అయితే ఈ క్రింది గుంపులో చేరకు
"బుద్ధిహీనుడగు కుమారుడు తండ్రికి దుఃఖము తెచ్చును
బుద్ధిహీనుడు తన తండ్రికి చేటు తెచ్చును
మూఢుడు తండ్రి చేయు శిక్షను తృణీకరించును
తెలివిలేనివాని తండ్రికి సంతోషము లేదు
తన తండ్రిని శపించుచు, తల్లిని దీవించని తరము కలదు
ఒక విషయం జ్ఞాపకం చేసుకో
తుంటరుల సహవాసము చేయువాడు
తన తండ్రికి అపకీర్తి తెచ్చును
తండ్రిని అపహసించి, తల్లి మాట వినవొల్లని వాని కన్ను
లోయకాకులు పీకును, పక్షిరాజు పిల్లలు దానిని తినును
తన తండ్రినైనను, తల్లినైనను దూషించువాని దీపము
కారు చీకటిలో ఆరిపోవును
ఈ ఫాదర్స్ డే సందర్భాన చేసుకుందాం తీర్మానం
తండ్రి ఉపదేశము ఆలకించి, జ్ఞానము కలిగి సంతోషపరచుదాం
ఈ తండ్రిని గౌరవించడం పరలోకపు తండ్రిని ఘనపరచడమే
తల్లిదండ్రులను సన్మానించడం, ప్రభుని ఆజ్ఞకు విధేయత చూపడమే

Love you pad...

(నిర్గమ 20:12, సామెతలు 1:8, 9-13:1, 15:5, 20-17:6, 21, 25-19:13, 20:20, 23:24, 25-28:7, 29:3, 30:11, 17)

Edited Printed and Published by Mr. Sudhir Kumar Gaddam for UESI-TS Publication Trust, Flat No.107, Archana Enclave, Near Mahindra Hills Cross Road, East Marredpally, Secunderabad-500026 and Printed at Marvellous Printers, Nallakunta, Hyderabad.